ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003

ఉదయం ★★ Regd: A-394

24-1-61

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

113320

సంపుటి: 1 సంచిక: 114 :: సికిందరాబాద్, 24-1-1961 మంగళవారం :: 6 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజుయల్ 99 అం॥ వరకు		
కంటాక్టు	కాలం అం, 1కి	4-00
(100 అం, 12 నెలలు	,,	3-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు. 2-85	రు 2-25

నెహ్రూతో డ్వాటుతో తగాదాలసర్దుబాటుకుముఖ్యమంత్రికృషి

రాజధానిలోప్రధానమంత్రిరెండురోజులమకాం:కాంగ్రెసుపక్షసమావేశంలోపాల్గొనేఅవకాశం

సంతకాలసేకరణపై 'ఫ్రంటు' నాయకులమధ్య అభిప్రాయభేదాలు ఏర్పడిన సూచన

హైదరాబాదు, జనవరి 24

ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్‌నెహ్రూ ఫిబ్రవరి 4వ తేదీన ఇక్కడికి వస్తున్నారు. ఆ రోజు సాయంత్రం అఖిలభారత హరిజన శాసన సభ్యుల సమావేశాన్ని ప్రారంభిస్తారు. శ్రీ నెహ్రూ 5వ తేదీ కూడా హైదరాబాద్‌లో వుంటారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభల కాంగ్రెసుపక్ష వ్యవహారాలను సర్దుబాటు చేయడానికి ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ప్రధానమంత్రి సలహా, సహాయాలను పొందవచ్చును. ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ శాసనసభ కాంగ్రెసుపక్ష సమావేశంలో, ముఖ్యమంత్రి ఆహ్వానాన్ని అంగీకరించి ప్రసంగించవచ్చును.

కాంగ్రెసు తగాదాల పరిష్కారానికి శ్రీ నెహ్రూ స్వయంగా ప్రయత్నింపకపోవచ్చును. అయితే వారు కాంగ్రెసుపక్ష సమావేశంలో చేసే ప్రసంగం తగాదాల పరిష్కారానికి అనుకూలమయిన పరిస్థితులను కల్పించవచ్చును యూనిటీఫ్రంటును రద్దుచేయవలసిందిగా వారు ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఇది [illegible] వారు, అందుకు శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానాన్నికూడా పంపారు. ఆ సమాధానం దృష్టిలో పెట్టుకునే ప్రధానమంత్రి ఇరువర్గాల వారికి కొన్నిసూచనలు చేయవచ్చును. మైసూరులోగానే ఆంధ్రలోనూ ముఖ్యమంత్రిని మార్చడానికి శ్రీ నెహ్రూ అనుకూలంగా లేరు.

రాష్ట్ర కాంగ్రెసు పక్షంలో శాంతిని నెలకొల్పడానికి అవసరమైన దంతా చేస్తామని ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య ఇదివరకే ప్రకటించారు. మంత్రివర్గ విస్తరణకు వారు కేంద్ర పార్లమెంటరీ బోర్డు అనుమతిని కూడా అర్థించారు.

యూనిటీ ఫ్రంటుగా పేర్కొనబడుతూ వున్న వర్గం వారు ఇంకా కాంగ్రెసు పక్ష కార్యవర్గం ఏర్పాటు [illegible] పార్టీ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయమని కోరేందుకే నిశ్చయించుకున్నారు. ఆ అభ్యర్థన పత్రంపై సభ్యుల సంతకాలను సేకరిస్తున్నారు. ఇంతవరకూ వీరు పార్టీ నాయకునికి అభ్యర్థనపత్రాన్ని అందజేయలేదు. జనవరి 20 వ తేదీకే అందజేస్తామని వీరు లోగడ ప్రకటించారు. వారిలో వారికే యీ చర్య పర్యవసానంపై తీవ్రమయిన అభిప్రాయ భేదాలు ఏర్పడ్డంవల్ల వీరు మొదట అనుకున్న ప్రకారం అభ్యర్థన పత్రాన్ని నాయకునికి అందజేయలేకపోయినారని తెలుస్తున్నది.

శ్రీ సంజీవయ్య నాయకత్వాన్ని కాదనే ఏ చర్యనూ ఫ్రంటులోని ఒక ప్రముఖ వర్గం సమర్థించడంలేదనేది లోకవిదితం. శ్రీ సంజీవయ్యను తొలగించే విషయంలో ఫ్రంటులోని ప్రముఖ నాయకులమధ్యనే అంగీకారం కుదరలేదు. ఈ పరిస్థితులలో శ్రీ నెహ్రూ హితబోధ మంత్రివర్గ పక్షానికి ముందు కొంత నైతిక బలాన్ని, అనంతరం కొంత సంఖ్యాబలాన్ని చేకూర్చవచ్చునని అభిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు.

ప్రధాని నెహ్రూ నాట్యానురక్తి

న్యూఢిల్లీ, జనవరి 23

ప్రభుత్వ వ్యవహారాలలో నిముషమయినా తీరిక లభించని ప్రధాని నెహ్రూ నేడు జానపద నర్తకులతోనూ, తబలా వాద్యగాండ్రతోనూ నేటి మధ్యాహ్నం 90 నిముషాలు ఉత్సాహంగా గడిపారు. రిపబ్లిక్ దినోత్సవ కార్యక్రమాలలోనూ, జానపదనృత్యోత్సవాలలోనూపాల్గొనడానికివచ్చినవీరిబసకు నేటి మధ్యాహ్నం వారి బసకు వెళ్ళి వారితోకలసికొద్దిసేపు నాట్యంచేశారు. వివిధ బృందాల ప్రతినిధులకు తాను దండలువేసి, వారిచే ఆయన దండలు వేయించుకున్నారు. [illegible] వద్దకు ఆయన [illegible] శ్రీ నెహ్రూ వెంట శ్రీ విజయలక్ష్మి పండిట్, శ్రీమతి ఇందిరాగాంధీలు ఉన్నారు. ప్రధాని నెహ్రూ రాగానే రక్షణమంత్రి శ్రీ కృష్ణ మేనన్ ఆయనకు స్వాగతమిచ్చి కళాకారులను పరిచయం చేశారు.

ఎలిజబెత్‌రాణి మృగయావినోదం

పులివేటను తిలకించే అవకాశం లభించలేదని వార్త

సవైమాధవపూర్, జనవరి 23

ఇవాళ భోజనానంతరం డప్పులు, డబ్బాలు మోగించేవారు ఒక పెద్ద పులిని చూశారు. రాణికి, ఆమె భర్తకు, వారి సిబ్బందికి యీ విషయాన్ని తెలియచేశారు. వెంటనే వారు బయలు దేరి వేట జరిగే ప్రాంతానికి హుటాహుటిన వెళ్ళారు.

రాణి, ఆమెభర్త పూర్తిగా సేదతీర్చుకొని, అడవిలో అటు ఇటు సంచరించారు. రాణి చేతిలో కెమెరా ఉన్నది. ఒక దుప్పిని ఆమె ఫోటో తీసింది. ఆ దుప్పి ఆమాంతంగా వారివైపు దూకింది. తరువాత అనేక దుప్పులు వగైరా మృగాలు కనిపించాయి.

జయపూరుకు వచ్చిన టెలిఫోను సమాచారం ప్రకారం పగటి భోజన వేళవరకు పెద్దపులి ఏదీ కనిపించలేదు. పశువుల కిలకిలారావములు, కిచకిచమనే కోతులు, [illegible] పెద్దపులి తారట్లాడుతున్నదని భావించేందుకు అవకాశం కలిగింది. [illegible] మోతగాళ్ళకు పెద్దపులి ఉన్న జాడ ఏదీ తెలియక పోవటంవల్ల రాజబృందం, అడవుల్లోకి వెళ్ళి, అక్కడి జీవితాన్ని చూసి, చక్కని ఫొటోలు తీసుకోవాలనే ఉద్దేశంతో బయలు దేరి ముందుకు సాగారు. రాణి, ఆమె భర్త రణథంబోర్‌కోటను సందర్శించారు. యీ వేట బసకు ఇది 7మైళ్ళ దూరంలో ఉన్నది. యీ కోట ఒక పర్వత ప్రాంతంపై ఉన్నది.

జయపూరుకుఅందిన రెండవ సమాచారం ప్రకారమీరాజబృందం విడిది చేసిన బసకు అంతగా దూరప్రాంతంలో లేదనీ, యీ బృందమంతా ఆ ప్రాంతానికి వేట వినోదం చూడడానికి వెళ్లారని తెలుస్తున్నది.

పెద్దపులి ఉన్న ప్రాంతం తెలుసుకోగానే మోతగాళ్లు పెద్దగా మోత పెడుతూ ముందుకు సాగాలని యీ వేట సందర్భంలో ఏర్పాట్లు చేశారు. వీరు నెమ్మదిగా ఆ పులిని సమీపించి దానిని 25 అడుగుల ఎత్తున ఉన్న మంచెల వైపు తోలాలి. పెద్దపులి మంచె ఎక్కలేదు.

యీ మంచెలమీద వేటగాళ్ళు కూర్చొనిఉంటారు. కొందరికి తుపాకులుంటాయి. కొందరికుండవు. యీ బృందంలోని మరికొంతమంది వాహనాలతో రెండు మైళ్ళ దూరంలో ఉంటారు. మామూలుగా ఇలాంటి వేటలలో యీ మృగాన్ని 20 గజాల వెడల్పును అడవి చివరకు నెట్టేసే ప్రయత్నాలు చేస్తారు. ఇదంతా పులి ఆ సమీపంలోనే ఉన్నదని, రెండవ చివర ఉన్నవారికి తెలిపే గుర్తు. రెండవ చివరలోకి ప్రవేశించగానే మంచెలమీదవారు తుపాకులు పేలుస్తారు. యీ మృగం యెటు ప్రవేశించేదీ ఊహించడానికి వీలున్నది కాని ఇదంతా అదృష్టం మీద ఆధారపడి ఉంటుంది.

నేటి సాయంకాలం చేరిన సమూహం [illegible] 200 మంది మోతగాళ్ళు [illegible] గుర్తించినట్టు, అయినా పులి ఏదీ కనుపించనట్లు తెలిసినది.

రాణి, ఆమెభర్త వేట బసకు తిరిగి వెళ్ళి, కొంచెంసేపు విశ్రమించి, తిరిగి అడవుల్లోకి వెళ్ళారు.

రాత్రి 9 గంటలకు రాణి ఇంకా అడవిలోనే వున్నట్లు ఆ వార్తవల్ల తెలుస్తున్నది.

(మిగతా 5వ పేజీలో)

పంటలు పోయిన ప్రాంతాల్లో నష్టాన్ని బట్టి శిస్తు మాఫీ

రాష్ట్రప్రభుత్వఉత్తరువు: క్షామ ప్రాంతాల్లోసహాయకార్యక్రమాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 23

కరువు పరిస్థితులు ఏర్పడిన వివిధ ప్రాంతాలకు రాష్ట్ర ప్రభుత్వం 1370 ఫసలీ శిస్తులను మాఫీచేస్తూ కొన్ని సహాయక చర్యలను ప్రభుత్వం మంజూరు చేసింది.

పంట దిగుబడి నాలుగణాలు అంతకు తక్కువగాఉన్నవిశాఖపట్నంజిల్లాలో మొత్తం శిస్తు రిమిషను ఇవ్వడానికి, పంట దిగుబడి నాలుగణాలకు మించి అరణాలకు మించకుండాఉన్న ప్రాంతాలలో సగం శిస్తు రిమిషను ఇవ్వడానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఈ రిమిషను అన్నిరకాల మాగాణిపంటలకూ వర్తిస్తుంది. రెండు పంటలు పండే భూములకూ, ఒక పంట మాత్రమేపండే భూములకూ, చెఱకు తోటలుమొదలైన పంటలకూ, నీటిపన్ను చెల్లించిమెట్ట భూములలో పండించిన పరి పంటలకూ తదితర మెట్ట పంటలకు కూడా వర్తిస్తుంది. చిన్న చిన్న ఇనాము భూములతో బాటు పైమినహాయింపులు రైత్వారీ భూములన్నిటికీ వర్తిస్తాయి.

కడపజిల్లా రాయచోటి తాలూకాలో మెట్టభూములకు పైన పేర్కొన్న మినహాయింపులతోబాటు, విశాఖపట్నం జిల్లాలో కరువుబాధిత ప్రాంతాలలో 1370 ఫసలీకి సంబంధించిన శిస్తులు, శిస్తుబకాయిల వసూళ్లను 1961 నవంబరు నెలాఖరుదాకా వాయిదా వేయాలనికూడా ప్రభుత్వం ఉత్తరువుచేసింది. కడప జిల్లా రాయచోటి తాలూకాలో ఈ వసూళ్ళు వాయిదాను 1961 డిసెంబరు నెలాఖరుదాకా పొడిగించారు.

తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలు తాలూకాలలోను, హైదరాబాదు జిల్లాలోని ఇబ్రాహింపట్నం 'పేర్చల' తాలూకాలోను 1370 ఫసలీకి సంబంధించిన ఖరీఫు భూమిశిస్తు వసూళ్లను 1371 ఖరీఫు శిస్తువసూళ్ళ వాయిదా వరంగల్ జిల్లాలోని జనగామ, వరంగల్ [illegible] ఖమ్మం జిల్లా, ఖమ్మం తాలూకాలోని కుభ్రవీడు, తల్లంపాడు, హేలేరు నెం. 1 ప్రాంతాలకు, మధిర, యల్లందు తాలూకాలకు నల్లగొండ జిల్లా అంతటికి వర్తిస్తుంది.

1370 ఫసలీ దాటికి చెల్లించవ

(మిగతా 5వ పేజీలో)

లావోస్‌కు తటస్థ పరిశీలక దళం

ప్రధాని బోస్‌ఓమ్ సూచన

వియెంటియేన్, జనవరి 23

లావోస్ సమస్యా పరిష్కారానికి తొలిచర్యగా తటస్థ పరిశీలక బృందాన్ని ఒకదానిని ఏర్పాటు చెయ్యాలని లావోస్ ప్రధాని ప్రిన్స్‌బోస్‌ఓమ్ నిన్నరాత్రి సూచించారు.

అంతర్జాతీయ కంట్రోలు సంఘం లావోస్‌కు రావాలన్న బ్రిటన్ ప్రతిపాదనకు ఆయన తన తీవ్రసందేహాలను వెలిబుచ్చి ఈ సమస్యా పరిష్కారానికి ఒక సమావేశం జరగాలన్న ప్రతిపాదనను గూడా త్రోసివేశారు. లావోస్ తిరుగుబాటు దార్లకు కమ్యూనిస్టు దేశాలుచేసే సహాయాన్ని అరికట్టేశక్తి' అధికారాలు అంతర్జాతీయ సంఘానికి ఉన్నప్పుడే శాంతి స్థాపనలో అది కృతకృత్యం కాగలదని ఆయన అన్నారు. వామపక్షాల వారితో తాను సంప్రదింపులు జరపాలన్న ప్రతిపాదన అర్థరహితమని ఆయన విమర్శించారు.

ప్రిన్స్‌సౌవన్నఫౌమా విషయం ఆయన ప్రస్తావించి సౌవన్న దేశభక్తిపట్ల, సుహృద్భావ వైఖరిపట్లనాకు ఎటువంటి అనుమానమూ లేదని అన్నారు. జాతీయ సమైక్యతా సాధనకు ఆయన గణనీయమైనకృషి చేశారని కమ్యూనిస్టుల ప్రచారం, ఆందోళనవల్ల విచ్ఛలవిడిగా మహాపొందిన శక్తులను అదుపు చెయ్యలేకపోవడమే ఆయన బలహీనతయని బోస్‌ఓమ్ పేర్కొన్నారు. విప్లవకారులతో యుద్ధానికి విదేశాల సేనలను తెప్పించవలసిన అవసరం ఇప్పటికి కలుగలేదని ఆయన వివరించారు. పైగా విదేశ సైనికులను తెప్పించుకొనడం జరిగితే కమ్యూనిస్టుదేశాల వ్యతిరేక ప్రచారానికి మరో సాకు దొరుకుతుందని ఆయన వివరించారు.

అంతర్జాతీయ సమావేశం

లావోస్ సమస్య పరిష్కారానికి ప్రిన్స్‌సౌవన్న ఫౌమా సూచన

హాంకాంగ్, జనవరి 23

లావోస్ సమస్య పరిష్కారానికి తక్షణమే అంతర్జాతీయ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పథేట్ లావో నాయకుడు ప్రిన్స్ సౌవన్న ఫౌమా నేడు బ్రిటన్, రష్యాలకు విజ్ఞప్తి చేసినట్లు హానోయ్ రేడియో నేటిరాత్రి ప్రసారం చేసింది.

అలాంటి సమావేశానికి మాత్రమే యీ సమస్యను పరిష్కరించే సమసమర్థత ఉన్నదని సౌవన్న ఫౌమా అన్నాడు.

"తాయిలాండ్‌లోని అభ్యుదయ నిరోధక ప్రభుత్వాధికార్లు, అమెరికా సామ్రాజ్య వాదులు లావోస్‌కు అమెరికా ఆయుధాలను విశేషంగా చేరవేశాయి.

వందలాది అమెరికన్ అధికార్లు దిగారు. 3500కు పైగా తాయిలాండ్ సైన్యాలు చేరాయి. అనేకులు దక్షిణ వియత్నాం సైనికులు కూడా చేరారు. వారంతా తిరుగుబాటు దారయిన పౌనంకు సహాయంగా చేరారు." అన్నాడు ప్రిన్స్‌సౌవన్న ఫౌమా.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, జనవరి 23

ప్రారంభం:	32.03
ముగింపు:	32.13

కాంగోనుంచి అరబ్ రిపబ్లిక్ సైనికదళాల ఉపసంహరణ

తక్షణం ఏర్పాట్లు చెయ్యమని సమితి కార్యదర్శికి కైరో ప్రభుత్వ లేఖ

కైరో, జనవరి 23

కాంగోలో వున్న తన పెట్రోలింగ్ దళాలను స్వదేశానికి పంపడానికి వెంటనే తగు ఏర్పాట్లను చేయవలసినదని అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం సమితి కార్యదర్శి హేమర్‌షెల్డుకు ఒక లేక వ్రాసినట్టు నేడిక్కడ అధికారపూర్వకంగా వెల్లడించబడినది. ఈ దళాలు యీ నెలాఖరు లోపుగానే స్వదేశానికి చేరాలని కూడా అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం కోరినది. కాంగోలోని సమితిదళాలలో అరబ్‌రిపబ్లిక్‌కు చెందినవారు 250 మంది ఉన్నారు.

కాసబ్లాంకాలో జరిగిన ఆఫ్రికా రాజ్యాల శిఖరాగ్ర సమావేశం నిర్ణయాల ప్రకారం అరబ్‌రిపబ్లిక్ ప్రభుత్వం యీ చర్య తీసుకున్నట్టు కైరో రేడియో నేడు వెల్లడించినది.

హేమర్‌షెల్డు ధృవీకరణ

ఫిబ్రవరి 1 వ తేదీలోగా అరబ్ రిపబ్లిక్ దళాలను కాంగోనుంచి ఉపసంహరించడానికి ఏర్పాట్లు చేయవలసిందిగా అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం తనను కోరిందని సమితి కార్యదర్శి హేమర్‌షెల్డు నేడు న్యూయార్కులో ధృవపరిచారు.

లుముంబా మరణవార్తపై వ్యాఖ్యానంచేయకటంగా ప్రభుత్వ నిరాకరణ

నిరాధారమైన వార్తలను ఖండించే పని పెట్టుకోదలచలేదని అధికారుల వివరణ

ఎలిజబెత్‌విల్లి, జనవరి 23

కాంగో ప్రధాని లుముంబా మరణించినట్లు నేడిక్కడ విదేశ పత్రికలు ప్రకటించిన ధృవపడని వార్తలపల్ల తెలుస్తున్నది.

ఈ వార్తలపై కటాంగా అధికారులు వ్యాఖ్యానించడానికి నిరాకరించి లుముంబానుగురించి, ఆయన అనుచరులను గురించి ప్రకటింపబడే నిరాధారమయిన వార్తలను గురించి తాము పట్టించుకొనబోమని కటాంగా అధికారులు అన్నందువల్ల లుముంబా మరణ వార్తలు నిరాధారమైనవని పరిశీలకులు భావిస్తున్నారు.

విదేశపత్రికలు మాత్రం లుముంబా మరణించినట్టు ప్రకటించడమే కాక, ఆయనసహచరుడు మారిస్ ఎమ్‌పోలో ఆత్మహత్య చేసుకొనడానికి ప్రయత్నించారని కూడా ప్రకటించాయి.

భద్రత దృష్ట్యా లుముంబాను, ఆయన అనుచరులను ఇచ్చటికి సమీపంలో ఉన్న ఫిన్స్‌లీ జైలు నుంచి, కాంగో అధికారులు కటాంగాలోని ఒక జైలుకు గత వారం మార్చారు.

మొబుటూకు మేజర్ జనరల్ హోదా

కల్నల్ మొబుటూకు కాంగో అధ్యక్షుడు కసవుబు మేజర్ జనరల్ హోదానిచ్చి కాంగో సేనల సర్వసేనానిగా నేడు ప్రతిష్ఠించారు.

బెల్జియంచే సైనిక సమీకరణ

లియోపాల్డ్‌విల్లి, జనవరి 23

ప్రథమ కాంగో ప్రధాని పాట్రిస్ లుముంబా అనుయాయులను ఎదిరించడానికి బెల్జియం ప్రభుత్వం ప్రత్యేక సైనిక సమీకరణ జరుపుతున్నదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ క్రొత్త సైనికదళంలో వేయిమందికి పైగా మాజీసైనికులు ఇదివరకే తమ పేరు నమోదు చేసుకున్నారు.

గ్రామం విదేశ సైనికదళంలో పూర్వం పనిచేసిన దాదాపు రెండు వందలమంది జర్మన్లు ఇదివరకే ఎలిజబెత్‌విల్లి చేరుకున్నారు. మరికొంతమంది ఇటాలియన్లు పోర్చుగీసువారు వారిలో ఉన్నారు.

యీ ప్రత్యేక సైనికదళం సమీకరణ పట్ల, రెండేసి ఇంజనులు గల ఆరు జెట్ యుద్ధ విమానాలను బెల్జియం ప్రభుత్వం కటాంగా అధ్యక్షుడు పోంబేకు విక్రయించి నట్లు అధికారికంగా ధృవపడిన వార్తలపట్లఇక్కడి ఐక్యరాజ్యసమితి కార్యాలయం వారు తీవ్రంగా ఆందోళన పడుతున్నట్లు తెలుస్తున్నది.

ఇదిలావుండగా బెల్జియన్ పైలట్లు, జర్మన్, ఇటాలియన్ పైలట్లు నేరుగా పోంబేకు సహకరించడానికి ముందుకు వస్తున్నట్లు తెలుస్తున్నది.

అయితే యుద్ధ విమానాలను ఎలిజబెత్‌విల్లి నుండి నడిపిస్తారా లేక రువాండా ఉరుండే నుండి నడుపుతారా అనే విషయం ఇంకా తెలియటం లేదు.

కాంగోలో అంతకు ముందు బెల్జియన్ అధికారుల ఆధీనంలో ఉండిన 9 స్పిట్‌ఫైర్ విమానాలు ఇదివరకే పోంబే ఆధీనంలో ఉన్నాయి దక్షిణాఫ్రికా ప్రభుత్వం యీ మధ్యే ఆకాశం నుండి బాంబులు విసిరేఆరు స్పాటర్ విమానాలను పోంబేకు విక్రయించినట్లు ఐక్యరాజ్యసమితి వారు పేర్కొన్నారు.

గత కొద్దిరోజులుగా బెల్జియం రాజచిహ్నాలుగల యూనిఫారాలను ధరించిన బెల్జియం వైమానికాధికార్లు కటాంగాలో కానవస్తున్నట్లు నమ్మదగిన పరిశీలకులు పేర్కొంటున్నారు.

శ్రీ లుముంబావిడుదలకృషిలో సమితిసంఘం వైఫల్యం

ఆయనను చూడడానికికూడా అవకాశం లభించక తిరిగి లియోపాల్డ్‌విల్లికి ప్రయాణం

ఎలిజబెత్‌విల్లి, జనవరి 24

శ్రీ లుముంబాను విడుదల చెయ్యాలని సమితి మధ్యవర్తి కోరగా. శ్రీ పొంబే ఆ విషయం చర్చించడానికి నిరాకరించారు. అఖరుకు ఈ సంఘసభ్యులు లుముంబాను చూడడానికైనా అవకాశం ఇవ్వలేదు. నేడు ఈ సంఘం తిరిగి లియోపాల్డ్‌విల్లి వెళ్ళిపోతున్నది.

ఈ సంఘానికి అధ్యక్షులైన శ్రీ వాచుకూ (నైగీరియా). కటాంగా నేత శ్రీ పొంబేతో స్వయంగా మాట్లాడినపుడు యీ ప్రతిపాదనలు జరిగాయి. కాని పోంబే దీని కంగీకరించలేదు.

ఈ సంఘం కృషివైఫల్యంతో తిరిగి లియోపాల్డ్‌విల్లి వెళ్ళిపోతున్నది. బహుశా అది అమెరికా వెళ్ళిపోయేలోగా కటాంగాకు మరోసారి రాకపోవచ్చునని అభిజ్ఞులంటున్నారు.

హాల్డేన్ నిరాహార దీక్ష విరమణ

కలకత్తా, జనవరి 23

వారం రోజులనుంచీ నిరాహార దీక్ష సాగిస్తున్న ప్రొఫెసర్ జె. బి. యస్. హాల్డేన్ నేడు దీక్ష విరమించారు. అమెరికాసమాచార శాఖ డైరెక్టరు వ్రాసిన రెండు లేఖలలో హాల్డేనుకు క్షమాపణ తెలియచేసిన ఫలితంగా ఆయన తన దీక్షను విరమించారు.

పంచాంగం

24 జనవరి 1961
మంగళవారము

శ్రీ శార్వరి సంవత్సర మాఘశుద్ధ అష్టమి ఉదయం 9.54 వరకు భరణి తెల్లవారుజామున 4.57 వరకు వజ్జ్యం పగలు 1.47 మొదలు 3.28 వరకు నవమీ తిథి.

వ్యాపారస్తులకు :- వెండి బంగారాలు నిలకడ ప్రత్తి నూలు మార్పులుండవు, నూనెదినుసుల ధరలు నిలబడి ఉండును. చింతపండు బెల్లం, తగ్గుదల, కొబ్బరి, పసుపు, మిర్చి, నిలకడగా ఉండును. ధాన్యాలు అపరాలు నిలకడ

రైతులకు :- వ్యవసాయపు పనులకు మంచిదికాదు సరిహద్దు తగాయిదాలు రాకుండా జాగ్రత్తపడండి. ఋణదాతల వత్తిడి కల్గుతుంది.

మంచిచెడ్డలు :- ప్రయాణాలకు, గవర్నమెంటుతో సంబంధించిన పనులకు, దస్తావేజులు, అర్థిక లావాదేవీలకు మంచిదికాదు నౌకర్లవల్ల, మోసగాండ్లవల్ల నష్టం కలుగు సూచనలున్నవి.

అదృష్టసంఖ్యలు :- 6 - 9 - 0.

ఆంధ్రభూమి

మంగళవారము, జనవరి 24,1961

రెండు ప్రాజెక్టులు

తృతీయ ప్రణాళికా కాలంలోనే పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం అవుతుందని రాష్ట్ర ప్రణాళికా శాఖామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రకటించారు. ఈ ప్రాజెక్టు భవిష్యత్తును గురించి, మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాల ఆందోళన ఫలితంగా, రాష్ట్ర ప్రజలకు అనేక అనుమానాలు కలిగినవి. 1951 ఒప్పందంపై ప్రారంభమైన తగాదా పరిష్కారం అయ్యేవరకూ కృష్ణా, గోదావరి నదులపై ఆంధ్రలో ఏ ప్రాజెక్టూ ప్రారంభం కారాదని, నిర్మాణంలో వున్న నాగార్జునసాగరం ప్రాజెక్టు పనిని కూడా ఆపివేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం పట్టుబట్టడంవల్ల రాష్ట్ర ప్రాజెక్టుల విషయంలో ఒక అనిశ్చయ పరిస్థితి ఏర్పడింది. శ్రీ రంగారెడ్డి విస్పష్ట ప్రకటనతో ఈ అనిశ్చయ పరిస్థితి పూర్తిగా తొలగిపోయిందని భావింప వచ్చును.

వంశధారా ప్రాజెక్టు విషయంలోనూ ప్రణాళికా మంత్రి హామీ ఆశాజనకంగా వుంది. తుంగభద్ర ప్రాజెక్టు విషయంలాగానే ఈ వంశధారా ప్రాజెక్టు విషయంలోనూ చాలా కాలంగా ఆందోళన సాగుతూ వుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును వీలైనంత శీఘ్రంగా ప్రారంభించాలని చాలా కాలంగా ప్రయత్నిస్తున్నది. ప్రాథమిక పరిశీలనలు దాదాపు పూరి అయినవి. అయితే స్థలనిర్ణయం విషయంలో జిల్లా ప్రజల మధ్యనే కొంత కాలం అంగీకారం కుదరలేదు. చాలా కాలం ఒరిస్సా ప్రభుత్వంతో అంగీకారం కుదరలేదు. ఇప్పటికీ ఈ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించేందుకు అన్ని అవరోధాలూ తొలగిపోయినవనే నమ్మకం కలగడం లేదు. పని ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వర్తమాన సంవత్సరంలో కొంత డబ్బు కేటాయించినా పని ప్రారంభం కాలేదు. వంశధార ప్రాజెక్టు వ్యవహారం అంతా ఈవిధంగా వుండగా ప్రణాళికా మంత్రి శ్రీ రంగారెడ్డి ఈ ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమం కూడా తృతీయ ప్రణాళికా కాలంలో ప్రారంభం కాగలదని ప్రకటించారు. వచ్చే ఆరు సంవత్సరాల్లో ఏ సంవత్సరంలో అయినా ఈ ప్రాజెక్టునిర్మాణం ప్రారంభం కావచ్చును. అయితే రాష్ట్ర ప్రభుత్వం తృతీయ ప్రణాళిక మొదటి సంవత్సరంలోనే వంశధార ప్రాజెక్టును ప్రాంభించేందుకు కృషి చేయవలసి వుంటుంది.

రాష్ట్రంలో బాగా వెనుకబడివున్న ప్రాంతాల అభివృద్ధికి ఈ రెండు ప్రాజెక్టులను ప్రారంభించడమే గాక ప్రారంభించి వీలైనంత శీఘ్రంగా పూర్తిచేయడం అవసరం. పోచంపాడుకు మహారాష్ట్ర అభ్యంతరాన్ని కేంద్ర ప్రభుత్వం నిరాకరించిందనే వార్తలు యదార్థమేనని ప్రణాళికా శాఖా మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రకటనవల్ల విదిత మౌతున్నది. మహారాష్ట్ర ప్రభుత్వవాదం ప్రకారం కృష్ణా, గోదావరి నదులలో 1951లో సాంకేతిక నిపుణులు వేసిన అంచనాను మించిన నీరు వినియోగానికి లభించగలదు. గనుక 1951 ఒప్పందం ప్రకారం ఆంధ్రకు లభించిన నీరును రాష్ట్రం పూర్తిగా వినియోగించుకునేందుకు మహారాష్ట్రకుగాని, మైసూరుకుగాని, మరొకరికిగాని అభ్యంతరం వుండ నవసరం లేదు. 1951 లో సాంకేతిక ప్రవీణులు నిర్ణయించిన ప్రమాణం మించి నీరు లభ్యమయ్యే అవకాశం వున్నప్పుడు, మహారాష్ట్ర ఆక్షేపణల న్యాయస్థానం అంగీకరించి పునః పంపకం చేసినా పోచంపాడు ప్రాజెక్టుకు చాలినంత నీరు లభించి తీరుతుంది. కనుక రాష్ట్ర ప్రభుత్వం 1951 ఒప్పందంపై ప్రారంభమైన తగాదా పరిష్కారంతో నిమిత్తం లేకనే పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించవచ్చును. ఈ విధంగా విచారణ చేసే కేంద్ర ప్రభుత్వం పోచంపాడు ప్రాజెక్టును ఆంధ్ర ప్రభుత్వం ప్రారంభించి వచ్చనని తెలిపియుండ వచ్చును.

శాంతిప్రగాఢవాంఛ

కృశ్చేవ్‌కు కెన్నెడి తంతి

వాషింగ్టన్, జనవరి 22

శాంతియుత భవిష్యత్తుకు, మానవజాతి సుఖజీవనానికి కృషి చెయ్యటానికి సిద్ధంగావున్న దేశాలతో సహకరించటానికి అమెరికా ప్రగాఢంగా వాంఛిస్తున్నదని కెన్నెడి సోవియట్ ప్రధానికి నిన్న ఒక తంతినిపంపారు.

తన పదవీస్వీకారోత్సవానికిరస్యా అధ్యక్ష, ప్రధానులు పంపిన శుభాకాంక్షలకు శ్రీ కెన్నెడి పైవిధంగా సమాధానం పంపారు.

అభ్యుదయ కళాసమితి సభ్యులకు సన్మానం

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, జనవరి 23

అనంతపురం అభ్యుదయ కళాసమితివారిని గౌరవించడం కోసం జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడుగారు ప్రత్యేకంగా ఒకసభ ఏర్పాటుచేశారు. విశేషంగా హాజరైన ఈ సన్మాన సభలో వారికి వెండి కప్పు బహూకరించారు.

ఈ నాటక బృందం వారు ఈ జిల్లాలో 13 వ తేదీ నుండి 16వ తేదీ వరకూ పర్యటన చేశారు. ఇందులోని వారంతా రెవెన్యూ, అభివృద్ధి శాఖలకు చెందిన ఉద్యోగస్తులే, "ఆత్మశక్తి" లేక "అభినవ సావిత్రి" అను నాటకాన్ని ఏలూరు, పోలినూరు, చోడవరం కేంద్రాల్లో ప్రదర్శించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ ఇ. జగన్నాథ చారిగారు ఈ నాటకం వ్రాశారు.

ప్రదర్శనలో చక్కటి నైపుణ్యం ప్రదర్శించిన ఈ యువనట బృందానికి ఉజ్జ్వలమైన భవిష్యత్ వుందని శ్రీ బాపినీడు, పార్లమెంటు సభ్యులు కుమారి మోతే వేదకుమారి గార్లు అభినందిస్తూ అన్నారు.

వ్యక్తివికాసానికి తోడ్పడే సామాజిక వ్యవస్థ నిర్మాణానికి జీవితాన్ని అర్పించిన మానవేంద్ర నాథ్ రాయ్

"అసత్యాన్ని వేటాడటమే నా వృత్తి ఈ పనికి ఎవరూ అభినందించారు కాని ఎవరో ఒకరు సత్యం చెప్పకతప్పదు సత్యం అనేది కేవలం ఊహామాత్రంగా నిలిచిపోకుండా ఉండాలంటే యిది తప్పదు నా అంతటనేను ఆలోచించుకోవటం అరంభించిన నాటినుంచీ, నేను అసత్యాన్ని వేటాడుతూనే ఉన్నాను సత్యాన్ని, కల్పనా కథలనుంచీ, వేరుచేసి, పరిశీలించటం అలవరచుకొన్నాను దీనివల్లనాకు ప్రజాదరణ లభించలేదు"

"నేను పాఠశాలలో చదువుతూ నా 14వ ఏడనే రాజకీయ జీవితంప్రారంభించాను దీని అంతిమ ఫలితం, ఏమీ ఉండకపోవచ్చు నా జీవితమే నిరర్థకం కావచ్చు ఈ రాజకీయజీవితాన్ని ప్రారంభించినప్పుడు, నేను కేవలం స్వేచ్ఛగా ఉండవలచాను అంతే. పరిపూర్ణ స్వేచ్ఛ కేవలం కొత్తభావం పాతకాలపు విప్లవవాదులు స్వాతంత్ర్యాన్ని గురించే ఆలోచించారు. ఆరోజుల్లో మేము మార్క్సునుగురించి పఠించలేదు. శ్రామికవర్గం అనేది ఒకటున్నదని తెలియదు అయినా, అనేకులు జైళ్లలో మగ్గారు, ఉరికంబాలకెక్కారు వారిని ఉత్సాహవంతులుగా ప్రేరేపించి, ముందుకు నెట్టేందుకు శ్రామికవర్గంలేదు వర్గ పోరాటాన్ని గురించి వారికి తెలియదు కమ్యూనిజాన్ని గురించి వారు స్వప్నాలే వీక్షించలేదు. కాని జీవితంలోని దుర్భర పరిస్థితులను ఎదుర్కొని వాటిపై తిరుగుబాటు చేయాలనే మానవ సహజమయిన ఆకాంక్ష మాత్రం ఉన్నది ఈ పరిస్థితులను యెలా మార్చాలో వారికి స్పష్టంగా తెలియదు. ఈ భావంతో నా రాజకీయ జీవితం ప్రారంభించాను. ఇప్పటికీ యీ భావమే నాకు ప్రోత్సాహ మిస్తున్నది. అంతేకాని, కాపిటల్ మూడు సంపుటాలు గాని, మార్క్సిస్టుల 300 సంపుటాలు కాని యీ ప్రోత్సాహానికి కారణం కాదు"

ఇవి, యం యన్ రాయ్ తన అనుభవాలలో ఉదహరించిన అంశాలు. రాయ్ జీవితాన్ని గురించి సమగ్రంగా ఎవరికి తెలియదు మిత్రులు, తన జీవిత చరిత్ర వ్రాయమని అంతవత్తిడిచేసినా రాయ్ అంగీకరించలేదు ఎవరి జీవిత చరిత్రను వారు వ్రాసుకోవడమంటె, ఎవరిని వారే స్తుతించుకోవట మని ఆయన తలంపు. స్వీయ చరిత్రలు వ్రాసుకొనేవారు, తమలో ఉన్న మంచిని, ఘనతను మాత్రమే వ్రాసుకొని, చెడునుకప్పిపుచ్చుకొంటారని ఆయన విశ్వాసం. అందుకే స్వీయచరిత్రను వ్రాయటానికి నిరాకరించాడు

రాయ్ జన్మించిన తేదీ సరిగా తెలియదు. ఆయన సతీమణి ఎలెన్ రాయ్ జీవితంలో కూడా యిదే విచిత్రం.

రాయ్ అసలు పేరు నరేంద్రనాథ్ భట్టాచార్య. అమెరికాలో ఉన్నప్పుడు యీ పేరును మానవేంద్రనాథ్ రాయ్ అని మార్చుకొన్నాడు ఈయన తండ్రి పేరు దీనబంధు భట్టాచార్య, తల్లి పేరు బసంతకుమారి.

మార్టిన్ అనే పేరుతో అయన అమెరికా ప్రవేశించాడు సముద్రయానం ద్వారా 1916 వసంత ఋతువులో, శాన్ ఫ్రాన్సిస్కోలో దిగాడు. 1917 వేసంగిలో అమెరికా వదిలి, రైలు ప్రయాణం ద్వారా మెక్సికోచేరాడు. యం. యన్. రాయ్ అనే పేరుతో మెక్సికోకు వెళ్ళాడు.

బాల్యం

అయన 16 వ ఏటవరకు మొదట్లో అర్బాలియా అనే గ్రామంలో నివసించాడు పాఠశాలకు వెళ్ళనారంభించిన తరువాత కొడాలియా అనే గ్రామానికి చేరాడు. ఈ రెండు గ్రామాలుకూడా బెంగాలులోని 24 పరగణాలలోనివే.

1915 లో భారతదేశాన్ని వదిలాడు. జతన్‌ముఖర్జీ నాయకత్వాన వున్న విప్లవదళంలో రాయ్ అత్యంత ధైర్యశాలిగా ప్రసిద్ధికెక్కాడు. అమరేంద్రనాథ్ చటోపాధ్యాయ ఒకడు అరోజుల్లో ప్రసిద్ధికెక్కిన విప్లవవాది. వీరిద్దరు జతీన్‌ముఖర్జీకి రెండుభుజాల వంటివారు. 1915లో పతురియాఘాట్ ఉదంతం జరిగినపిమ్మట జతీన్ ముఖర్జీ, కలకత్తానుంచి తప్పించుకొని పారిపోయాడు. రహస్యంగా అమరేంద్రనాథ్ చటోపాధ్యాయకు కబురు పెట్టాడు. నరేంద్రనాథ్‌కు విదేశప్రయాణానికి కావలసిన దుస్తులిచ్చే ఏర్పాటుచేయమని అమరేంద్రకు కబురుచేశాడు. శారదాప్రసాద్ దత్ అనే ఒక దర్జీవుండేవాడు. అతను కేవలం దర్జీయేకాదు. అత్యంతదేశభక్తుడు. అమరేంద్రకు విశ్వాసపాత్రుడు. విప్లవవాదులందరికీ, నాయకులందరికీ, వారికికావలసిన దుస్తులు కుట్టి ఇస్తుండేవాడు. అతనే, నరేంద్రకు కావలసిన దుస్తులు తయారుచేశాడు. వీటిని తీసుకొని స్వయంగా నరేంద్రకు అప్పగించటానికి అమరేంద్రబయలుదేరి,నరేన్ రహస్యంగా మరికొందరు మిత్రులతోకలిసి నివశించేచోటుకు వెళ్ళాడు హారిసన్ రోడ్డులో 'శ్రమజాలి సదుపాయ లిమిటెడ్ స్టోరు' అని ఒకటుండేది విప్లవవాదులందరికీ ఇది కేంద్రస్థానం ఇక్కడి నుంచీ అమరేంద్ర, పోలీసులను తప్పించుకొని నరేంద్ర ఉన్న రహస్య గృహానికిచేరాలి. ఎలాగో చేరాడు నరేంద్రకు కావలసిన దుస్తులిచ్చాడు నరేంద్ర విదేశీ దుస్తులు ధరించి ప్రయాణానికి సిద్ధమయ్యాడు అమరేంద్ర పాదధూళి తీసుకున్నాడు అమరేంద్ర ఆశీర్వాదం పొందాడు అదే వారిద్దరు అఖరుసారి కలుసుకోవటం దాని తరువాత 1937 లోనే మళ్ళీ కలుసుకోగలిగారు

విదేశాల్లో పర్యటన

1915 లో భారతదేశాన్ని వదలిన నరేంద్ర, ఆగ్నేయాసియాలో-ఇండోనేషియా, చైనా, జపాను, ఫిలిప్పైన్స్-ఒక సంవత్సరం తిరిగాడు తరువాత అమెరికా చేరాడు. అక్కడొక ఏడాది గడిపాడు అక్కడి నుంచీ మెక్సికో చేరాడు అక్కడ రెండున్నర సంవత్సరాలు గడిపాడు మెక్సికో జీవితం, రాయ్ జీవితంలోనే నూతన ఘట్టాన్ని ప్రారంభంచేసింది 1919 నుంచీ 1928 వరకు రష్యాలో నివశించాడు లెనిన్ ఆహ్వానంపై మెక్సికోవదలి రష్యాచేరాడు రష్యా చేరేనాటికి రాయ్‌కి 30 ఏండ్లు కూడా సరిగాలేవు లెనిన్ ఊహించిన రాయ్ వేరు, చూసిన రాయ్‌వేరు కనీసం మధ్య వయస్కుడు, అనగా 50ఏండ్ల వాడైనా, అయి ఉంటాడని లెనిన్ రాయ్‌ని గురించి ఊహించాడు. కాని యువకరాయ్‌ని చూసేసరికి లెనిన్ విస్తుపోయాడు

1928లో అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీతో రాయ్‌కి విభేదాలిచ్చాయి ఎస్కోవదలి వేశాడు. జర్మనీ చేరాడు 1930 అఖరి వరకు జర్మనీలోనే ఉన్నాడు 1930 అఖరులో బయలుదేరి భారతదేశం చేరాడు కరాచీ కాంగ్రెస్‌కు 'అహ్మద్' అనే మారు పేరుతో హాజరయాడు

భారతదేశం చేరిన కొంతకాలానికి రాయ్‌ని పోలీసులు నిర్బంధించారు. "భారతదేశంలో రాజ్యాధికారాన్ని కూలద్రోసి కుట్ర"చేశాడన్న నేరంపై 12 ఏళ్ల శిక్ష విధించారు అపీలులో యీ శిక్షను 6 ఏండ్లకు తగ్గించారు. 1936 అఖరులో జైలు నుంచీ విడుదలయినాడు 1937లో ఎలెన్‌ను వివాహమాడాడు. ఒకటిన్నర సంవత్సరం బొంబాయిలోనివశించి 1938 మే నుంచి ఉత్తర ప్రదేశ్‌లోని డెహ్రాడూన్‌లో నివశించ నారంభించాడు 1954 జనవరి 25న అయన మరణించేంతవరకూ అక్కడే నివసించాడు.

మార్క్సిస్టురాయ్

మార్క్సిస్టు సూత్రాలను జీర్ణంచేసుకొన్నవారిలో రాయ్ ప్రముఖుడు. 1919 వరకు రష్యాలో మినహాయించి, మరేదేశంలోను, కమ్యూనిస్టు పార్టీలేదు. ప్రథమంగా, రష్యాకు బయట, మెక్సికోలో రాయ్ 1918లో కమ్యూనిస్టుపార్టీని నెలకొల్పాడు. 1919లో అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వాన్ని పొందాడు. అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి మండలిలో ఒకడుగా ఎన్నికైనాడు. ప్రెసీడియం సభ్యత్వం పొందాడు. మాస్కోలోని ప్రాచ్య దేశాల విశ్వవిద్యాలయంలో, ఆసియా కమ్యూనిస్టులకు శిక్షణ ఇచ్చేందుకు నియమితుడైనాడు.

మార్క్సిజాన్ని రాయ్ ఒక మూఢ నమ్మకాల పుట్టగా ఏనాడు స్వీకరించలేదు. మార్క్సిజం ప్రకారం ఒకే రకపు నాగరికత ఉన్నది మార్క్సిజానికి రెండు రూపాలు ఒకరకంగా, అదికేవలం సిద్ధాంతం. అభ్యుదయం అంటే భౌతిక సంపద వ్యక్తిస్వేచ్ఛ, సాంఘిక ఆర్థిక ప్రయోజనం, రాజకీయ ప్రజా స్వామ్యం మొదలైనవి. వీటిల్లో మార్పు సహజమని మార్క్సిజం భావిస్తుంది.

మరోవైపున మార్క్సిజానికి అచరణ యోగ్యమైన రాజకీయాలున్నాయి. లెనిన్‌దృష్టిలో మార్క్సిజం కేవలం విప్లవాలు లేవదీసేందుకు, ఒకసాధనం. స్థానికదృష్టిలోమార్క్సిస్టు సిద్ధాంతానికి విశేష ప్రాముఖ్యంలేదు. కేవలం రాజకీయ అవకాశవాదంగానే మార్క్సిజాన్ని ప్రయోగించాడు స్టాలిన్. మార్క్సిస్టు సిద్ధాంతం అభ్యుదయకారి. లిబరల్ భావాలు కలది. ప్రారంభదశలో మార్క్సిస్టులంతా లిబరల్ భావాలు కలవారే. కాని స్టాలిన్ హయాంలో లిబరలిజానికి మార్క్సిజం పూర్తిగా వ్యతిరేక మయింది.

రష్యన్, జర్మన్ మార్క్సిస్టులతో సహవాసం

రాయ్, మార్క్సిజాన్ని పఠించి అభ్యసించిన రోజుల్లో రష్యన్ జర్మన్, కమ్యూనిస్టులలో అనేకులు మొదటి రోజుల్లోని మార్క్సిజాన్ని గ్రహించిన వారున్నారు. వారంతా స్థాలినిస్టులుకారు సంప్రదాయ బద్ధమైన లిబరల్ మార్క్సిజాన్నే రాయ్ గ్రహించాడు కేవలం తిరుగుబాట్లలో రాయ ఆసక్తి కనబడలేదు మార్క్సిజం దృష్ట్యా సాంఘిక ఆర్థిక రాజకీయ పరివర్తనలో ఆసక్తి చూపించాడు

ఈ లెనిన్, రాయ్‌ల మధ్య వున్న వ్యత్యాసమిదే దీనినే మిత్రభావంతో రాయ్, లెనిన్‌కు తెలియచెప్పాడు బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో బూర్జువా విప్లవ పాత్ర వహిస్తుందని లెనిన్ భావించాడు రాయ్ దానిని వ్యతిరేకించాడు గాంధీని లెనిన్ విప్లవకారిగా భావించాడు

యుద్ధానంతరం

రెండవ యుద్ధపు రోజుల్లో బ్రిటన్‌లో జరిగిన పరిణామాలు రాయ్‌కి నచ్చాయి అనేక బ్రిటిష్ అధికార్లను రాయ్ యీ దేశంలో స్వయంగా కలుసుకొన్నాడు వారంతా లిబరల్ భావాలు ప్రదర్శించడంతో రాయ్‌కి ఆశ్చర్యమేసింది యుద్ధానంతరం బ్రిటన్, భారతజాతీయ వాదం కన్నా ఎక్కువ అభ్యుదయ కరపాత్రను నిర్వహించగలదని అయనఊహించాడు

అయితే అమెరికామాత్రం అయనకు నచ్చలేదు అమెరికాలో 1916 ప్రాంతంలో, ఎల్సన్ యుద్ధ సన్నాహాలు చేస్తూన్న సమయంలో, రాయ్‌అక్కడే ఉన్నాడు హిట్లర్ జర్మనీలు తనవైన తరువాత, ప్రపంచ అభ్యుదయ నిరోధక శక్తులకు అమెరికా మూలస్తంభం కాగలదని రాయ్ భావించాడు

యుద్ధానంతరం, కొంతకాలానికి, రాయ్‌కి రష్యన్ కమ్యూనిజంతో అభిప్రాయ భేదాలొచ్చాయి యుద్ధపు రోజుల్లో రష్యాను రాయ్‌సమర్థించినంతగా, సానిక అనుయాయులమని చాటుకొనే కమ్యూనిస్టులు కూడా సమరించలేకపోయారు. స్టాలిన్‌అనురించిన అతీతీ ప్రవాద ధోరణి రాయ్‌కి నచ్చలేదు. రష్యాలో ఒక [illegible] స్టాలిన్, రాయ్, ట్రాట్స్కీయవాదులు [illegible] రాయ్‌కి జ్ఞప్తి కొచ్చాయి. కమ్యూనిస్టుపార్టీల వల్ల ప్రపంచ కమ్యూనిజం ఏర్పడదనీ, రెడ్ ఆర్మీమాత్రమే దీనిని సాధించగలదనీ స్టాలిన్ నాడన్న మాటలు రాయ్‌కి జ్ఞప్తికొచ్చాయి.

యూరప్‌కన్నా రష్యా వెనుకబడి ఉన్న దేశం. 30 సంవత్సరాలు కమ్యూనిజం అధికారంలోఉన్నా, రష్యా, యూరప్ నాగరికతను పొందలేకపోయింది. అందువల్ల వెనుకబడిన రష్యా, యూరప్‌మీద అధిపత్యంవహిస్తే, అది ఒక అడుగు వెనక్కు వేయటమని రాయ్ భావించాడు

హ్యూమనిస్టు రాయ్

ఇదేసమయంలో తను అనురిస్తున్న లిబరల్ మార్క్సిస్టు సూత్రాలలో కూడా రాయ్‌ని విశ్వాసం సన్నగిలింది సాంస్కృతిక నిర్మాణానికంతటికీ సాంఘిక ఆర్థిక పరిస్థితి ఘనాదిఅనే సిద్ధాంతంలో నమ్మకం పోయింది మానవుని ఉనికే అతని జ్ఞానానికి మూలం అనే మార్క్సిస్టు మూలసూత్రంలోనే రాయ్‌కి అపనమ్మకం ఏర్పడింది "మానవుడే అన్నిటికీ మూలం" అనే సిద్ధాంతానికి ఇది దారితీసింది

మార్క్సిజం కేవలం రాజకీయ సిదాంతం స్టాలిన్ లెనిన్‌ల దృష్టిలో ఇది కేవలం తిరుగుబాట్లకు ఉపకరించే రాజకీయ అవకాశవాదం అయింది ప్రజాస్వామ్యంలో వీరికి నమ్మకంలేదు రాయ్ ప్రజాస్వామ్యం వైపు మొగ్గుచూపాడు. తన అఖరి రోజుల్లో ఇంకా ముందుకుపోయి, రాజకీయాలనే వదిలేశాడు

తను నెలకొల్పిన రాజకీయ పక్షాన్ని రద్దుచేయమని మిత్రులకు సలహాఇచ్చాడు అంటే రాయ్‌కి ప్రజలలో విశ్వాసంఏర్పడి పార్టీలలో విశ్వాసంపోయింది పార్టీలన్నీ మానవులను త్రొక్కిపట్టి ఉంచేందుకే ఉపకరిస్తాయనీ, ఏ పార్టీ అధికారం వహించినా అఖరుకు నియంతృత్వానికే దారితీస్తుందని విశ్వసించాడు అందువల్ల పార్టీ రాజకీయాలు విధిగా నియంతృత్వానికిదారితీస్తాయన్నాడు ప్రజాస్వామ్యానికి పార్టీ రాజకీయాలకు పొత్తు కుదరదన్నాడు ప్రజాస్వామ్యాన్ని వాంఛించేవారు పార్టీ రాజకీయాలను విసర్జించక తప్పదన్నాడు

వ్యక్తి అధికుడు

సంఘంకన్నా వ్యక్తి అధికుడు, వ్యక్తులకలయికవల్లే సంఘం ఏర్పడుతున్నదనీ, అందువల్ల వ్యక్తి వికాసానికి తోడ్పడే సాంఘికవ్యవస్థను రూపొందించాలనీ భావించాడు అది సోషలిజంలోకాని, కమ్యూనిజంలోకాని సాధ్యంకాదు. నిజమైన ప్రజాస్వామ్యంలో మాత్రమే సాధ్యమవుతుంది అదే రాడికల్ ప్రజాస్వామ్యం. ప్రతి ఉద్యమానికి ఒక తత్వశాస్త్రం ఉండాలి. తత్వశాస్త్రం లేకుండా ఉద్యమం లేదు హ్యూమనిస్టు తత్వశాస్త్రంతో రాడికల్ ప్రజాస్వామ్యాన్ని రూపొందించాడు రాయ్.

చరిత్రలో రాయ్ సాధించిందేమీ లేకపోవచ్చు. ఎవరుఏంసాధించారు? రాయ్ మహా మేధావి. వ్యక్తిత్వంగలవాడు మేధస్సు తక్కువగాఉండి, వ్యక్తిత్వాన్ని అధికారంకోసం త్యాగం చేయటానికి సిద్ధపడి ఉన్నట్లయితే అయన ప్రజాదరణ పొందకలిగి ఉండేవాడు.

తను నెలకొల్పిన రాజకీయ పక్షాన్ని రద్దుచేయమని మిత్రులకు సలహాఇచ్చాడు అంటే రాయ్‌కి ప్రజలలో విశ్వాసంఏర్పడి పార్టీలలో విశ్వాసంపోయింది పార్టీలన్నీ మానవులను త్రొక్కిపట్టి ఉంచేందుకే ఉపకరిస్తాయనీ, ఏ పార్టీ అధికారం వహించినా అఖరుకు నియంతృత్వానికే దారితీస్తుందని విశ్వసించాడు అందువల్ల పార్టీ రాజకీయాలు విధిగా నియంతృత్వానికిదారితీస్తాయన్నాడు ప్రజాస్వామ్యానికి పార్టీ రాజకీయాలకు పొత్తు కుదరదన్నాడు ప్రజాస్వామ్యాన్ని వాంఛించేవారు పార్టీ రాజకీయాలను విసర్జించక తప్పదన్నాడు

కాని, నమ్మిన సిద్ధాంతంకోసం, ప్రజాదరణనే త్యాగం చేయటానికి సిద్ధపడ్డ యం. యన్. రాయ్, అధికారం కోసం వ్యక్తిత్వాన్ని ఎలా త్యాగం చేయగలడు? రాయ్ భావాలు నాటిన నూతన సిద్ధాంత బీజాలు భావితరాలవారికి మార్గదర్శకత్వం కాగలవు. అదే అయన సాధించిన విజయం.

—ఎ. యల్. యన్.

రేపే, జనవరి 25, స్వర్గీయ మానవేంద్రనాథ్ రాయ్ జన్మదినం గతడిసెంబరులో శ్రీమతి ఎలెన్‌రాయ్ హత్యతో ఒక అధ్యాయం పూర్తిఅయింది రాయ్ దంపతుల అనంతరం, వారు ప్రారంభించి సాగించిన పరిశోధనల ఫలితాలను ప్రపంచానికి వెల్లడించవలసిన బాధ్యత మానవతా సిద్ధాంతం యీ విశ్వాసం గల వారందరి మీదా వుంది ఈ వ్యాసం ప్రజల దృష్టిని యీ కార్యక్రమం వైపు మళ్లించగలదని ఆశిస్తున్నాము

శ్రీ బి. యస్. మూర్తి, వేముల కూర్మయ్య గార్లకు సన్మానం

ఏలూరు, జనవరి 23

"శ్రీరామ చంద్రమూర్తి ఆలయ నిర్మాణానికి 25 వేలు వ్యయమైంది కాని దేవునికి ఆదాయంలేదు అర్పణ చేయడానికి కూడ డబ్బు లేదు దానికి ఆనుకొని వున్న చెరువును పురపాలక సంఘం వారు 20 సంవత్సరాల క్రితం తీసుకున్నారు దానినైనా ఈ దేవాలయ నిర్వహణ నిమిత్తేం అప్పగించడం మంచిది 0.17 సెంట్లు బంజరు కూడా దేవుని పేరిట మంజూరు చేయవలసివుంది హరిజనులకు ఇళ్లు నిర్మించుకొనుటకోసం భూములు కూడా మంజూరు చేయాలి" అని శ్రీ బి. యస్ మూర్తి శ్రీ వేముల కూర్మయ్యగార్లకు హరిజన, గిరిజన, క్రైస్తవ, తదితర వెనుకబడిన కులాల వారు సమర్పించిన స్వాగతపత్రంలో పేర్కొన్నారు. శ్రీ కూర్మయ్య సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ నంబూరు శ్రీ నివాసరావు ప్రసంగిస్తూ వెనుకబడిన కులాల వారి పేదరికాన్ని రూపుమాపడానికి శ్రీ మూర్తి, శ్రీ కూర్మయ్యగార్లు చేసిన చేస్తున్న సేవ అపారం మన్నారు.

"గాంధీజీ కనుక, ఓటు హక్కు కల్గించక పోయే వుంటే, మన పరిస్థితి మరీ అధ్వాన్నంగా వుండేది. కనుకనే మన ఓటును నిజాయతీగల వ్యక్తికే ఇవ్వాలి"అన్నారు శ్రీ శ్రీనివాసరావు

శ్రీ బి. యస్. మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం హరిజనుల దారిద్ర్యాన్ని నిర్మూలించడం కోసం 10,000 కోట్లు మంజూరు చేసిందనీ, కనుక అలాంటి ప్రభుత్వాన్ని హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తదితర కులాలు బలపరచి, ఇంకా ఎన్నో పనులు చేయించుకొనడం మంచిదని అన్నారు.

శ్రీ కూర్మయ్య ఉచితరీతిని తమకు చేసిన సన్మానానికి సమాధానం ఇచ్చారు.

శ్రీ అల్లూరి బాపినీడుగారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు శ్రీ నక్కా వెంకన్నగారి వందన సమర్పణ చేశారు. ఆ పిమ్మట వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి.

చిత్తగించవలెను....

వారంరోజులుగా రాజధానిలోను, రాజధాని పరిసరాల్లోనూ జరుగుతూవున్న ప్రణాళిక ప్రచార వారోత్సవాలు ఆదివారం సాయంత్రం పూర్తి అయినవి.

యీ ఉత్సవాలు దేశం అంతటా కేంద్ర ప్రభుత్వ సమాచార శాఖ ఆధ్వర్యాన జరిగాయి ఇక్కడ సమాచారశాఖ ప్రణాళికా ప్రచార విభాగ ప్రాంతీయాధికారి శ్రీ చావలి వెంకట హనుమంతరావు ఎంతో శ్రద్ధగా ఉత్సాహంతో ఉత్సవాలను నిర్వహించారు.

గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ ప్రారంభించిన ఈ సప్తాహాన్ని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ముగించారు అదివారం సాయంత్రం ఆంధ్రయువతి మండలి భవనంలో శ్రీ సంజీవయ్య అధ్యక్షతను జరిగిన సభలో ప్రణాళికా శాఖా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, శ్రీ యస్ వి. అయ్యరు, మాట్లాడారు.

సభకు వచ్చినవారు కొద్దిమందే అయినా, వారందరూ ఎంతో శ్రద్ధగా కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి శ్రీ రంగారెడ్డి కేంద్ర ప్రభుత్వ సమాచారశాఖవారు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇతర ప్రాంతాలకు తెలియజెప్పడానికి మరికొంత కృషిజరగాలన్నారు.

ప్రొఫెసర్ యస్. వి. అయ్యరు క్రికెట్ మాచ్‌లకు జరుగుతున్నంత ప్రచారం మన ప్రణాళికలకు జరగడం లేదన్నారు. నిజమే. ఈ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటైన మూడు సభలకు హాజరైనాను. ఉపన్యాసాలతోపాటు సంస్కృతిక కార్యక్రమాలనుకూడా నిర్వాహకులు ఏర్పాటుచేశారు. అయినా ప్రేక్షకులు తక్కువగానే వచ్చారు. ఇందుకు కారణం ప్రచారలోపం కాదు. ప్రణాళికలోపమే!

ప్రచారం ఎక్కువమోతాదులో జరగడంకూడా కొంతవరకు కారణమై వుండవచ్చును. మూడు మాసాలక్రితంరాష్ట్రప్రభుత్వ ప్రణాళికాసమాచార శాఖవారు ఈ విధమైన ఉత్సవాలనే రాష్ట్రం అంతటా జరిపారు. గ్రామాల్లోన

'సమాజాన్ని మార్చలేని ప్రభుత్వాన్ని ప్రజలే మార్చివేస్తారు'

—:(o):—

వ్యవసాయ సహకారసంఘాలతృతీయసభలో శ్రీ కూర్మయ్య హెచ్చరిక

ఏలూరు, జనవరి 20

వ్యవసాయ కూలీ, కౌలుదారీ సహకార సంఘాల విషయంలో ఇంతవరకు ప్రభుత్వం యిస్తున్న సహకారం శూన్యమంటూ సమాజాన్ని మార్చలేని ప్రభుత్వాన్ని ప్రజలే మార్చివేయగలరని, ఏలూరులో జరిగిన పై సంఘాల తృతీయ మహాసభ అధ్యక్షోపన్యాసంలో శ్రీ వేముల కూర్మయ్య హెచ్చరించారు.

వారింకా ఇలా అన్నారు:

ఫీల్డు కో ఆపరేటివు సొసైటీలు అభివృద్ధిలోనికి రావలెనన్న రాష్ట్ర ప్రభుత్వము ఎంతో కృషిచేయవలసి యున్నది.

పొలము పనివారల మరియు బెవెంట్సు సహకార సొసైటీలు 1924 ప్రాంతములో అప్పటి జస్టిస్ పార్టీ ప్రభుత్వం స్థాపించింది. వాటికి ప్రభుత్వ లంకభూములను వ్యవసాయమునకు పనికివచ్చు గయాళి భూములను కౌలుకిచ్చి వారి దైన్యస్థితిని రూపుమాపుటకు ప్రయత్నము జేశారు. ఈ సంఘములు స్థాపించి సుమారు 37 సంవత్సరములు అయినప్పటికి ఆయా సంఘములలోగల కుటుంబముల ఆర్థికస్థితి ఏమాత్రమును మెరుగుపడలేదు. అట్లు అభివృద్ధి పొందలేనందులకు కారణము ప్రభుత్వ విధానమే. ప్రభుత్వ భూములు కౌలునకు యిచ్చుట మాత్రమే జరిగినది. కాని కౌలునకిచ్చిన భూములను సేద్యములోకి తీసుకొనివచ్చి ఆ భూములను పారవంతముగా చేసి పంటలు పండించుటకు ప్రభుత్వము ఎట్టి నడుపాయములు యింతవరకు కల్పించలేదు. జస్టిస్‌పార్టీ ప్రభుత్వానంతరము వచ్చిన కాంగ్రెసుపార్టీ మహాత్మా గాంధీ అడుగుజాడలలో నడవవలసి యున్నప్పటికి యింతవరకు పొలము పనివారల అభివృద్ధికి ఏమీ చేయలేదు. గ్రామస్వరాజ్యమును స్థాపించి ఏ గ్రామములో 'భూములు' నదులు, కొండలు, గుట్టలు, పోరంబోకులు, చెఱువులు, అడవులు మొదలగునవి సామాన్యముగా అనుభవించు హక్కు ఆ గ్రామపౌరులకు గలిగి యుండవలెనని మహాత్మాగాంధీగారు విశదీకరించారు. దానినే కోఆపరేటివు కామన్‌వెల్తు అని నామకరణము చేసి గాంధీగారు కలలుగన్న కోఆపరేటివు కామనువెల్తులో దోపిడిదారులకు స్థానములేదు. స్వరాజ్యము వచ్చి 18 సంవత్సరములు గడచినను యింతవరకు దోపిడి విధానము మారలేదు.

కాంగ్రెసు ప్రభుత్వము వచ్చిన తరువాత కూడా ఈ సంఘముల అభివృద్ధికి తోడ్పడుటకు బదులు అనేక మార్పులు ద్వారా సంఘములకు ఉపకారము కంటె అపకారము ఎక్కువ జరిగింది. 8 సంవత్సరములనుండి 15 సంవత్సరముల వరకు కౌలుకు యిచ్చు పద్ధతిని మాని "ఏక్ సాలు" కౌలు పద్ధతిని మొదలు పెట్టారు.

ఇది నానా రకాలైన సూత్రవిమాత్ర సాధక బాధకాలకు కారణమౌతున్నది. సొసైటీల కిచ్చిన భూములలో 3 వ వంతు భూమిని బహిరంగ వేలముద్వారా అమ్ముటను గత 5 సంవత్సరములనుండి ప్రారంభించారు. సొసైటీల కిచ్చిన కౌలు భూములపై గతములో నిర్ణయించిన కౌలు మొత్తముశిస్తుమీద40శాతంఅధికముగా శిస్తువేయుటయేకాక ఆ యా కౌలుకిచ్చిన లంక భూములలో పొగాకు పైరు వేసిన మొత్తముపై అదనముగా 3 వ వంతు శిస్తు విధించిరి. ఈ పై విధముగా పొలము పనివారల సంఘములను ప్రభుత్వము ప్రోత్సహించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుటకు బదులుగా నిరుత్సాహపరచి అనేక కష్టములకు గురి చేయుచున్నది.

వ్యవసాయము మీద ఆధారపడు 70 శాతం జనసంఖ్యలో సుమారు 45 శాతం భూవసతిలేని వ్యవసాయ కూలీలు దేశజనాభాలో35శాతం వ్యవసాయ కూలీలు. త్వరలో వీరి దీనావస్థను తొలగించి దేశప్రజలు అందరకు సమాన ప్రాతిపదికతో సౌఖ్యములు కలిగేటట్లు చూచు బాధ్యత ప్రజాప్రభుత్వముపై యున్నది ప్రజాప్రభుత్వము ఈ కష్టజీవులదుఃఖము మీర్చి అందరికిని మూడుపూటలు భోజనము ఒంటినిండ బట్ట, నివాసయోగ్యమగు యిల్లు కలుగజేయవలసి యున్నది. సమాజమును ప్రభుత్వము మార్చలేనప్పుడు ప్రజలే ప్రభుత్వమును మార్చి తమకు తగిన నవ సమాజమును సృష్టించుకోగల శక్తి వారికి గలదు,

ఆంధ్రప్రదేశ్‌లోసుమారు 18ఫీల్డు లేబరు కో ఆపరేటివ్ సంఘములు కలవు. దానిలో సుమారు 990 లంక ఫీల్డు కో ఆపరేటివ్ సంఘములు యీ 18 వందల సంఘములకు ప్రభుత్వము, ప్రభుత్వ భూములను కౌలుకిచ్చుట తప్ప మరి ఏ యితర సౌకర్యములు యింతవరకు చేసియుండలేదు. భూములు కౌలుకిచ్చు పద్ధతిలో గూడ చాల చిక్కులు గలవు.

ప్రజా ప్రభుత్వము ఏర్పడిన తర్వాత ప్రభుత్వము భూస్వాముల చెప్పుచేతలలో యుండుటవలన ఇంతవరకు యీ సంఘముల అభివృద్ధికి ఎంతమాత్రము తోడ్పడుట లేదని చెప్పుటకు నేను వెనుకంజ వేయను.ప్రభుత్వము స్టేటు,సెంట్రల్ బ్యాంకులకు ప్రజల ధనమునుంరైజర్యు బ్యాంకులనుండి కోటకొలది ధనము రైతుల సౌకర్యముల కొరకు అప్పులు యిచ్చుచున్నవి. అంతేకాకప్రభుత్వం కూడా తక్కావీ తదితర ఋణములు రైతుల అభివృద్ధి కొరకు తక్కువ వడ్డీపైన యిస్తున్నది. యింతవరకు పొలము పనివారల సంఘములకు సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకుగాని ప్రభుత్వముగాని ఏవిధముగాను ధన సహాయము చేసి యుండలేదు.

ఈ సంఘములన్నిటిని ఆయాజిల్లా కో ఆపరేటివ్ సెంట్రలు బ్యాంకులకు అనుబంధం చేయుంచి వాటిద్వారా తగు అప్పు సహాయము చేయించి. సర్వీసు కో ఆపరేటివ్స్ నుండి మంచి విత్తనాలు ఎరువులు వగయిరాలు సప్లయి చేయించు విధానమును ప్రభుత్వము అమలు పరచవలెను. కాని బీదప్రజలలోనే నీతి, న్యాయత, ధర్మము యింకా కనబడుచున్నవి కాన సెంట్రలు కో ఆపరేటివ్ బ్యాంకులు బాకీలు తీర్చబడవను భయము విడ గొరుచున్నాము.

కమ్యూనిటి డెవలప్‌మెంటుపేర భర్చయ్యే కోట్లరూపాయలు పేదప్రజానీకానికి ఎక్కువ యుపయోగపడుట లేదని చెప్పుటలో అతిశయోక్తి ఎంత మాత్రములేదు. కమ్యూనిటి డెవలప్‌మెంటుక్రింద జరుగు పనులు అగ్రకులములవారి గ్రామములకే పరిమితము. ఆ ముఖ్యగ్రామము దాటి హరిజన, గిరిజన వాడలకు, వెనుకబడిన తరగతుల పేటలకు రావడంలేదు. అందుచేత ప్రతి ఖర్చుక్రింద ఖర్చుపెట్టబడు ధనము ఎక్కువ భాగము హరిజన గిరిజన వాడలలోను, వెనుకబడిన తరగతులు పేటలకునుకూడ ఖర్చు పెట్టులాగున చూడవలసిన బాధ్యత ప్రజాప్రభుత్వముపై యున్నది.

పెద్దలు దేశములోనే సిరిసంపదల పెంపొందించుటకు సహకారసేద్యం అనే రాజబాట ఏర్పాటుచేశారు. ఈ సహకార సేద్యములో భూమి కలిగిన వారు భూమి లేని వారు అందరు కలిసి సమష్టి వ్యవసాయము చేసుకొనవచ్చును. దేశములో వ్యవసాయ భూమి అనేక చిన్నచిన్న ముక్కలుగా భావింపబడియున్నది. మొత్తము వ్యవసాయ భూమిలో 70 శాతం భూమి ఒకటినుండి 10 ఎకరముల వరకుగల లక్షల పట్టాదారులక్రింద యున్నది. చిన్నచిన్న పట్టాదారులు స్వయముగా పెట్టుబడి, ఎడ్లను మొదలగునవి పెట్టుకొని స్వయముగా వ్యవసాయముచేయు స్థితిలో లేక పోవుటచేతను, వారికి సకాలములో సరిఅయిన విత్తనములు, ఎరువులు, అప్పులు దొరకనందునను వారి వారి భూములలో అధికోత్పత్తి చేయలేక పోతున్నారు. ఈ చిన్నపట్టాదారులు అందరును సహకార సేద్యము క్రింద సమిష్టి సహకార వ్యవసాయముల ద్వారా వారి వారి భూములలో ఎక్కువ ఉత్పత్తిచేసి వారి భూమి దామాషా ప్రకారము నికరాదాయములనుండి పొందవచ్చును. తృతీయ ప్రణాళికా కాలములో ప్రతి గ్రామములోను సహకార సంఘాలు స్థాపించి వాటిని అభివృద్ధి పరచుటకు 80 కోట్ల రూపాయలు కేటాయించారు. పైలట్ స్కీము క్రింద ప్రతి జిల్లాకు సంవత్సరమునకు 10 కోఆపరేటివ్ ఫార్మింగు సొసైటీలను స్థాపించుటకు నిర్ణయించినట్లు తెలియుచున్నది. సహకార వ్యవసాయ పద్ధతిని మన దేశములో అమలు పరచిన, భూస్వాములు భూకామందులు అందఱు కూలీలుగా మారిపోతారని స్వతంత్ర పార్టీ నాయకులు అంటున్నారు. ఈ ప్రచారము కేవలము సత్యదూరము భూమి అంతయు గోపాలునిదే. భూమిపై హక్కు గోపాలురయిన ప్రజలందరకు సమానం భూమిమీద పంటలు పండించుటకు సర్వమానవులు సమముగా కృషిచేసి సర్వ పంటలు, సర్వఆదాయము మానవులందరు సమానముగా పంచుకొని అనుభవించవలసి యున్నది.

సహకార సమిష్టి వ్యవసాయ పద్ధతిని దేశములో అమలుపరచినగాని దేశములోని దరిద్రతను పారద్రోలి ప్రజలందరికి కడుపునిండ తిండి, బట్ట, నివాసయోగ్యమయిన యిల్లు ఈయలేము. ఈ పద్ధతిని అమలు పరచగలిగినపుడే దేశములో అధిక ఉత్పత్తిని చేయగలము, ప్రతిగ్రామములోను సహకార సమిష్టివ్యవసాయ పద్ధతిని అమలుపరచుసంఘములను వెంటనే స్థాపించి గ్రామములోగల ప్రతిపౌరులను మెంబర్లుగాచేర్చి ఆ గ్రామములో గల భూమినంతను ఆ సంఘపరముచేసి ఆ సంఘము ద్వారా అధికోత్పత్తిని కలుగచేసి, అట్లు చేసినఅధికోత్పత్తినిఆసంఘము ద్వారా పనిచేయు ప్రతివ్యక్తి అనుభవించులాగు చేయు ఏర్పాటులు వెంటనే చేయవలసిన బాధ్యత భారత ప్రభుత్వముపై యున్నది. ఆంధ్ర ప్రదేశ్‌లోగల అన్నిపొలము పనివారల సంఘములను సహకార సమిష్టి వ్యవసాయ క్షేత్రములుగా వెంటనే మార్చి, వెంటనే ఆయా ప్రాంతాలలోగల కోఆపరేటివ్ సెంట్రలు బ్యాంకులు, సర్వీసు కోఆపరేటివ్‌స్ పై సంఘములకు తగిన ధనము, ఎరువులు, విత్తనములు, యినుప పనిముట్లను, నీటి వనరులను కలుగజేయవలయును. గనర్మెంటు బంజరు భూములను లంక భూములను, దేవాలయ భూములను దీర్ఘకాలముగా ఒప్పచెప్పి వాటి నివారహణలో సలహా లిచ్చేందుకు కేంద్ర రాష్ట్రనాయిలలో సలహా సంఘములు పొలము పనివారల సంఘముల ప్రతినిధులతోను ఆయా సంఘముల అభివృద్ధికి కృషి చేయువారితోను వేయాలి. ఆంధ్ర ప్రభుత్వము రాబోయే బడ్జెటులోనే కనీసము 10 కోట్ల రూపాయలు నిధి ఏర్పాటు చేసి బుజగల పట్టణములోను, తాళపల్లి గ్రామములోను ఏర్పాటు చేయబడిన సహకార సమిష్టి వ్యవసాయ కేంద్రములవలె ఆంధ్ర ప్రదేశ్‌లోగల అన్ని పొలము పనివారల సహకార సంఘములలోను సహకార సమిష్టి వ్యవసాయ పద్ధతిని వెంటనే అమలుపరచి తగు ప్రోత్సాహము ఈయవలెనని ప్రభుత్వమును ముఖ్యముగా సహకార శాఖామాత్యులను గోరుచున్నాను.

కర్నూలు జిల్లా హరిజన సమావేశం

కర్నూలు, జనవరి 21

సవర్ణ హిందువులతో సమానస్థాయికి రావడానికి హరిజనులుబాగా చదువుకుని పరిశుభ్రంగా ఉండి ముందుకు రావాలని కర్నూలు జిల్లా ఐదవ హరిజన సమావేశాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఉద్బోధించారు.

జనవరి 17 న జరిగిన ఈ సమావేశానికి శాసనసభ్యుడు శ్రీ యస్. కె. లింగం అధ్యక్షత వహించారు. జిల్లాలోని మారుమూల గ్రామాలనుండి హరిజనులనేకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పంచాయతీ సమితులలోను, జిల్లా పరిషత్తులలోను హరిజనులకున్న స్థానాలు ప్రత్యేకించే విషయం పరిశీలించి త్వరలోనే నిర్ణయం చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

శ్రీయుతులు నక్కా వెంకయ్య బి. వెంకట సుబ్బయ్య, రాజారాం ఎం.ఎల్.ఎ శేషన్న, కే ఇ.మాదన్న, గోవిందదాస్ ఎం. బి. రాజారావుల శోబాటు జిల్లా కలెక్టర్ శ్రీ జి. నారాయణశెట్టికూడా సమావేశంలో ప్రసంగించారు.

ప్రఖ్యాతకవి శ్రీ బోయి భీమన్నకు ఈ సమావేశంలో రు. 116 లు సమర్పించి సన్మానంచేశారు. శ్రీ భీమన్న తమకావ్య ఖండికలను కొన్ని చదివి వినిపించారు.

ముఖ్యమంత్రి అంతకు ముందు ఇక్కడికి 8 మైళ్ళ దూరంలో ఉన్న నగ్నూర్ గ్రామంలో విద్యుత్‌సరఫరా పథకానికి ప్రారంభోత్సవం చేశారు.

వెంకటాపురం

ఇక్కడికి 50 మైళ్ళ దూరంలో ఉన్న వెంకటాపురంలో హరిజనులకై నిర్మించిన 20 ఇండ్లకు ముఖ్యమంత్రి జనవరి 19 న ప్రారంభోత్సవం చేశారు.

సమావేశానికి శ్రీ యస్. నాగప్ప అధ్యక్షత వహించారు. శాసనసభ్యుడు శ్రీ యస్. కె. లింగం స్వాగతోపన్యాసం చేశారు. ముఖ్యమంత్రి మధ్యాహ్నం ఇక్కడనుండి అత్మకూరు వెళ్ళారు.

ఏలూరుకు కేంద్రసహకార అధికారుల రాక

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, జనవరి 21

జాతీయ సహకార అభివృద్ధిశాఖ కార్యదర్శి శ్రీ టి. యస్. చిట్టిస్, కేంద్రప్రభుత్వ [illegible] డైరెక్టర్ శ్రీ వి. మోహనరావు, స్పెషల్ డిప్యూటి రిజిస్ట్రార్ (ఎగుమతులు) శ్రీ కె. రామకృష్ణయ్యగారలు పశ్చిమ గోదావరిజిల్లాలో పర్యటిస్తూ, ఏలూరు వచ్చారు. వారివెంట శ్రీ పి. సూర్యనారాయణ వున్నారు. ఏలూరులో వున్న శ్రీ రామకృష్ణారైస్‌మిల్లు ఉండి గ్రామంలోవున్న మరో రెండు మిల్లులను చూశారు. తృతీయ ప్రణాళికా కాలంలో వీటి అభివృద్ధికిగల అవకాశాలను వారు తెల్సుకున్నారు. పశ్చిమ గోదావరిజిల్లా విక్రయ సహకార సంఘం, ముండి కేంద్రం, తాడేపల్లిగూడెం, భీమవరం విక్రయ సహకార సంఘాల స్థితిగతులను, పరిశీలించారు. భుజబలపట్నం సమిష్టి వ్యవసాయ సంఘాన్ని కూడా వీరు సందర్శించారు. ఆ పిమ్మట వారు విజయవాడకు వెళ్ళారు.

పసల సూర్యచంద్రరావుకు నాయీబ్రాహ్మణ సన్మానం

తాడేపల్లిగూడెం, జనవరి 21

ఆంధ్రనాటక కళాపరిషత్తు అధ్యక్షులు,రాష్ట్రసంగీత నాటక అకాడమీ కార్యదర్శి అయిన శ్రీ పసల సూర్యచంద్రరావుకు పశ్చిమగోదావరిజిల్లా నాయీబ్రాహ్మణ సంఘం వారు 19వ తేది సన్మాన సభకు తాడేపల్లిగూడెం తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వెలగల దానిరెడ్డి అధ్యక్షత వహించారు.

పెంటపాడు పంచాయితీ అధ్యక్షులు శ్రీసూర్యప్రకాశరావు, ఏలూరు పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ రంభా వెంపటప్పయ్య, వై. తాతారావు, సత్యనారాయణమూర్తి, కృష్ణమూర్తి గారలు సభలో ప్రసంగించారు. సభలో ఉత్తర ఆర్కాటు నాదస్వర విద్వాంసులు 'అంబూరి సోదరులు' సన్నాయి కచేరి చేశారు.

శ్రీ వారణాసి బ్రహ్మయ్య శాస్త్రి స్మారక సభ

పామర్రు,జనవరి 20

భారతీ సమితి ఆధ్వర్యాన ఇటీవల శ్రీ దత్తాత్రేయ విద్యాలయంలో సంగీత విద్వాంసులయిన శ్రీవారణాసి బ్రహ్మయ్య శాస్త్రి స్మారక సభ జరిగింది. శ్రీ టి. వీరాంజనేయులు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కోగంటి దుర్గామల్లికార్జునరావు, చాగంటి శరభయ్యలు శ్రీ శాస్త్రి గారు దివంగతులయినందులకు తమ సంతాపాన్ని వెలిబుచ్చారు. తదనంతరం సంతాప తీర్మానము గావించారు.

నీరానుండి పంచదారఉత్పత్తికి రెండు నమూనా కేంద్రాలు

—:(o):—

నూజివీడు, రేపల్లెలలో నెలకొల్పే నిర్ణయం

హైదరాబాదు, జనవరి 21

నీరానుండి పంచదారను తయారు చేసే రెండు నమూనా పథకాలను రాష్ట్రంలో స్థాపించడానికి ప్రభుత్వం నిశ్చయించింది. రేపల్లెలో ఒకదాన్ని. నూజివీడులో మరొకదాన్ని స్థాపిస్తారు.

ఆంధ్రలో తాటిబెల్లం, తాటిచక్కెర పరిశ్రమలు సంప్రదాయకంగానే ఉన్నాయి.ఈనూతనపథకాలప్రగతికి ఆశాజనకమైన భవిష్యత్తుఉంటుంది.

విద్యావారోత్సవం

హైదరాబాదు, జనవరి 21

అఖిలభారత ప్రాతిపదిక విద్యావారోత్సవాల సందర్భంలో, హైదరాబాదు ప్రాతిపదిక విద్యాలయంవారు ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిన్న ఏర్పాటు చేశారు.

ఈ సమయంలో ప్రభుత్వోపాధ్యాయ సంఘంవారు ప్రాతిపదికల విధానంపై ఒక ప్రత్యేక సంచికను కూడా వెలువరించారు.

పెదపాడులో దొంగతనం

—*—

మూడువేల ఆస్తి అపహరణ

హనుమాన్ జంక్షన్, జనవరి 21

ఇక్కడికి 5 మైళ్ళ దూరాపఉన్న పెదపాడు గ్రామంలో శ్రీ వునుకుట్ల వెంకటప్పయ్య ఇంట్లోను మరొకరి ఇంట్లోను జనవరి 18న దొంగలుపడి మూడువేల రూపాయలు విలువగల వస్త్రాలు, నగలు, నగదు దొంగిలించారు.

ఈ ప్రాంతంలో ఇటీవల సోడా సిలిండర్లు, సోడామిషన్లు, పామ్రగి దొంగిలించడం ఎక్కువైంది. ఈ ఫిర్కాలో జూదగృహాలు, మద్యపాన రహస్య కేంద్రాలు విరివిగా పెరుగుతున్నాయి. (స్వ.వి)

ఉద్యోగాలు

హోంశాఖ:

ఒంగోలు న్యాయవాది శ్రీ జి. సత్యనారాయణను మూడు సంవత్సరాల వరకు ఒంగోలు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరుగా ప్రభుత్వం నియమించింది. అనంతపూర్ న్యాయవాది శ్రీ ఎమ్. వెంకన్నను అనంతపూర్ జిల్లా ప్రభుత్వ న్యాయవాదిగా మూడు సంవత్సరాలవరకు నియమించారు.

ప్రస్తుతం ఆ పదవిలోనున్న శ్రీ జి. వెంకటరెడ్డిని పబ్లిక్ ప్రాసిక్యూటరుగా నియమించారు. జిల్లాకోర్టు సెషన్సు జడ్జి ముందుండే కేసులలో వారు వాదిస్తారు.

* * *

విద్యుచ్ఛక్తి శాఖ

విద్యుచ్ఛక్తిశాఖలో అకౌంటెంట్లుగా పనిచేస్తున్న ఈ క్రిందివారు తాత్కాలికంగా డిప్యూటి చీఫ్ అకౌంటెంట్లుగా పనిచేస్తారు:

డి వి. గోపాలరావు, టి.యల్. నరసింహం, ఎ. సోమరాజు. ఆర్. వి. సత్యనారాయణశర్మ, ఎమ్. రామచంద్రరావు, కె. రామదాను, పి. లక్ష్మీ నారాయణ, ఎమ్. సత్యనారాయణమూర్తి గారలు.

* * *

అటవీ శాఖ

శ్రీ జె బెనర్జీని కాకినాడ ప్రాంత అటవీశాఖ కన్సర్‌వేటర్‌గా మార్చి అఖరు వరకు ఉద్యోగకాలం పొడిగించారు.

* * *

వ్యవసాయ శాఖ

శ్రీ కుర్షీద్ అలీని కనకమామిడి, సాయిల్ కన్సర్‌వేషన్ అసిస్టెంటు అగ్రికల్చరల్ ఇంజనీరుగా నియమించారు.

సభలు - సమావేశాలు

మాజీటీచరు మానేజర్ల సభ

ఆంధ్ర ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూల్సు మాజీటీచరు మానేజర్ల మహాసభ గుంటూరు హిందూ కాలేజి గ్యాలరీ హాలులో 28, 29 తేదులందు జరుగుతాయి.

* * *

గంపలగూడెము ఆయుర్వేద వైద్యశాల రజతోత్సవము

స్థానిక ఆయుర్వేద వైద్యశాల రజతోత్సవము [illegible] పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ నిన్నకరామకృష్ణయ్య అధ్యక్షతను 29 తేది (ఆదివారము) జరుగును.

ఈ సందర్భంలోనే వైద్యశాలా చికిత్సకులు శ్రీ వ్యాకరణం సుబ్రహ్మణ్య శాస్త్రికి సన్మానంకూడ జరుగుతుంది.

సంఘ విద్రోహుల నిరోధానికి నగర పోలీసులు చేసిన కృషి

—:(o):—

681 మంది బజారు రసికులను, 400 'సాను'లను నిర్బంధించినవైనం

హైదరాబాద్, జనవరి 19

నగరంలోని సంఘవిద్రోహక చర్యలను నిరోధించడానికి గత సంవత్సరం నగరపోలీసులు చేసిన కృషికి సంబంధించిన అధికారిక గణాంకాలు ఈవేళ తెలిశాయి.

ఐస్సు ఫ్యాక్టరీల వద్ద, పాఠశాలలు, కళాశాలల పరిసరాలలో చేరి బాలికలను వెంబడించే 'బజారు రసికులకు' 681 మందిని ఈ సంవత్సరంలోపోలీసులు నిర్బంధించారు. 1959 లో 211 కేసులు పెట్టారు. పోలీసులు తీసుకున్న తీవ్ర చర్యల మూలంగా యీ దురాచారం ఇప్పుడు కొంచం తగ్గుముఖం పట్టింది. అయినా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకుంటూనే ఉన్నారు.

నగరంలోని జూదగృహాలకు పేరుగాంచిన ప్రాంతాలలో దాడులుచేసి యీ సంవత్సరము 1800 కేసులు రిజిస్టర్ చేశారు. గత సంవత్సరం కంటే యీ సంఖ్య కొంచం పెరిగింది.

వివిధ ప్రాంతాలలో దాడులుచేసి వేల గాలన్ల నాటుసారాయిని, నాటుసారాయి బట్టీలను నిర్మూలించారు. ఈసంవత్సరం మొత్తం 2454 కేసులు ఈ అసాంఘిక శక్తులకు వ్యతిరేకంగా నగర పోలీసులు రిజిష్టరు చేశారు.

వ్యభిచార నిరోధకచట్టంక్రింద ఈ సంవత్సరం జారిణులకు వ్యతిరేకంగా పోలీసులు 4000 కేసులు పెట్టారు. 1959 లో ఇలాంటి కేసులు మొత్తం 800 లు రిజిష్టరైనాయి. వ్యభిచార వృత్తికి పేరుగాంచిన 'సానివీధి' మహబూబ్‌కి మెహిందీని పూర్తిగా బాళీ చేయించడంవల్ల 1960 లో కేసులు సగానికి సగం తగ్గాయన్న మాట.

1960 లో 42 మంది రౌడీలను క్రిమినల్ ప్రాసీజరుకోడు 110 వ విభాగం క్రింద పోలీసులు నిర్బంధించారు.

తక్కువ ఆదాయంవారి గృహాల అద్దెరేటు

==*==

తగ్గించాలని కరీంనగరం ప్రభుత్వోద్యుగుల వినతి

కరీంనగరం, జనవరి 21

ప్రభుత్వంవారు కరీంనగరంలో తక్కువ ఆదాయాలవారికోసం నిర్మించిన ఇళ్ళల్లో ఉంటున్న ప్రభుత్వోద్యోగులు, అధికార్లు నిర్ణయించిన అద్దెరేటు అధికంగా ఉందని ఆరోపిస్తూ ఇండ్లకేటాయింపు సలహా సంఘం అధ్యక్షునికి ఒక వినతిపత్రం సమర్పించారు.

అధికారులు నిర్ణయించిన ప్రస్తుత అద్దెరేటు నెలకు రు. 23 నుండి రు 86 దాకా ఉన్నది. ప్రభుత్వంవారు అధికారంగా ప్రకటించిన నిర్మాణవ్యయంతో పోల్చిచూస్తే, నియమాల ననుసరించి అద్దెరేటు రు. 13-31 కావాలని వీరి వాదం.

ఈ ఇళ్ళు నిర్మించిన ప్రాంతాలలో మురుగుకాల్వలు, విద్యుద్దీపాలు, నీటికొళాయిలు తదితర పౌరశుద్ధ్య సౌకర్యాలను కలిగించవలసిందిగా కూడ వీరి వినతిపత్రంలో పురపాలక సంఘాన్ని అర్థించారు.

ముత్తా వెంకట సుబ్బారావు మరణానికి సంతాపం

విజయవాడ, జనవరి 19

శ్రీ కన్యకా పరమేశ్వరి అన్నసత్రపు భవనంలో శ్రీ కొంకిమళ్ళ నాగభూషణరావు అధ్యక్షతను జరిగిన సభలో స్వర్గీయ సర్ ముత్తా వెంకట సుబ్బారావు మరణానికి సాను భూతి ప్రకటించారు.

పంచాయతీ అధికారాలు

—:(o):—

స్థానికాభివృద్ధి పనుల్లో వినియోగించుకోవాలని ప్రణాళికా మంత్రి సలహా

విజయవాడ, జనవరి 22

"ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక్క పంచాయతీ అయినా, తమకున్న అధికారాలను వినియోగించు కోకపోవడం శోచనీయం. స్థానికాభివృద్ధి పనుల్లో మీకు ఇచ్చిన అధికారాన్ని, ధనాన్ని సద్వినియోగం చేసుకొని, మీపై ఉంచిన భారాన్ని మోయ గలిగితేనే పంచాయతీ రాజ్యం సఫల మవుతుంది" అని ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి తిరుపూరు పంచాయతీ సమితి సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"సభ్యులారా! ఆర్థిక స్వావలంబత, సాంకేతిక సహాయం, ఉద్యోగుల సహాయంపై పంచాయతీరాజ్యం ఆధారపడి ఉంది. పంచాయతులు జిల్లా పరిషత్‌లు అదనపు రాబడి సంపాదించాలి!!

ప్రాథమిక విద్యను ప్రస్తావించి, ప్రభుత్వం యీ రంగంలో భారాన్నంతటినీ మోస్తున్నా, 50 శాతం పిల్లలు పాఠశాలలకు వెళ్ళటంలేదన్నారు. తల్లి దండ్రులు తమ బిడ్డల విద్యవిషయమై ఆసక్తి కనబరచవలసి, చట్టాలవల్ల ప్రయోజనం లేదనీ అన్నారు.

అహోరాత్రోత్పత్తిని ప్రస్తావించి, విదేశాలతో పోలిస్తే మనదేశంలో సగటున తక్కువ పంట ఉత్పత్తి అవుతున్నదన్నారు.

ఎరువుల విషయంలో మనకు కావలసిన కోటాలో సగం గూడా కేంద్రం ఇవ్వటం లేదన్నారు. సకాలంలో అవ్వేదీ కూడా రావటం లేదన్నారు కంపోస్టును ఎరువుగా తయారు చేసుకోవాలని మంత్రి సలహా ఇచ్చారు.

సమితి అధ్యక్షుడు శ్రీ యస్. రామకృష్ణయ్య మంత్రికి స్వాగతం ఇచ్చారు.

శ్రీ కానాని వెంకటరత్నం, శ్రీ పేట బావయ్య కూడా సభకు హాజరైనారు.

శ్రీ కె. పి. వీరరాఘవయ్య వందన సమర్పణ చేశారు.

భూమి తనఖా బ్యాంకులు

అంతకు పూర్వం ఉదయం జరిగిన తిరువూరు తాలూకా భూమి తనఖా బ్యాంకు ప్రారంభోత్సవ సభలో శ్రీ రంగారెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వంఇస్తున్న తక్కువ ఋణాలు బావులకొరకు, ఎడ్ల నిమిత్తం ఇచ్చే వల్నిడీలు భూమి తనఖా బ్యాంకుల ద్వారా బట్వాడా చేసేటట్లు మార్పులు కలుగచేయాలని సూచించారు. మన రాష్ట్రంలో భూములమీద భూమి తనఖా బ్యాంకులు అప్పులుమంజూరు చేసి బట్వాడా చేయటంలో చాలా జాగు జరుగుచున్నదని, అందుపల్ల యీ విషయంలో త్వరితగతిని పనులు జరిగేందుకు కేంద్రానికి కొన్ని సూచనలు రాష్ట్రప్రభుత్వం చేసిందనీ, కేంద్రఅనుమతి లభించగానే బిల్లును శాసనసభలో ప్రవేశపెడతామనీ మంత్రి అన్నారు.

ప్రణాళికా వారోత్సవాలు

వక్తృత్వ పోటీఫలితం

హైదరాబాదు, జనవరి 21

ప్రణాళికా వారోత్సవాల సందర్భంగా పట్టభద్రానంతర విద్యార్థులకు జరిగిన వక్తృత్వ పోటీలలో అర్ట్సు కళాశాల విద్యార్థి శ్రీ ఆసంద రామచయ్యకు ప్రథమ బహుమతి లభించింది.

'తృతీయ ప్రణాళికలో పన్నులు' అనే విషయంపై ఈ పోటీని విశ్వకళాపరిషత్తు ప్రణాళికావేదికవారు నిర్వహించారు.

* * *

వక్తృత్వపోటీలో న్యాయ కళాశాలకు రోలింగ్ షీల్డు

హైదరాబాదు, జనవరి 20

ప్రణాళికా వారోత్సవాల సందర్భంగా జరిగిన అంతర్ కళాశాల వక్తృత్వ పోటీలలో రోలింగ్ షీల్డును న్యాయకళాశాలజట్టు గెలుచుకున్నది. ఈ షీల్డును భారత సమాచార మంత్రాంగశాఖ వారు బహూకరిస్తారు. కుమారి అన్నపూర్ణ శ్రీ శంకర నారాయణ మెల్కొటె ఈ జట్టు సభ్యులు. "ప్రణాళిక: ఉద్యోగపకళాలు" అనే విషయంపై వక్తృత్వ పోటీ జరిగింది.

వ్యక్తిగతంగా శ్రీ మెల్కొటేకు ప్రథమ బహుమతి, ఇంజనీరింగు కళాశాల విద్యార్థి శ్రీ పి. ఎమ్. వర్మకు ద్వితీయ బహుమతి, నిజాం కళాశాల విద్యార్థి శ్రీ ఆర్. శేషాద్రికి తృతీయ బహుమతి లభించాయి.

ఈ పోటీలను ప్రోవనరు పి. వి. రాజగోపాల్ నిర్వహించారు. ఇంజనీరింగు కళాశాల విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ శర్మ అధ్యక్షత వహించారు.

కార్మిక దినోత్సవం

ప్రణాళికా వారోత్సవాల సందర్భంలో ఈ వేళ ముషీరాబాదు కార్మిక సంక్షేమ కేంద్రంలో కార్మిక దినోత్సవం జరిగింది.

లేబరు కమీషనరు శ్రీ ఎస్. కె. సరుస్వామి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. కార్మిక సంక్షేమ పథకాలకు ప్రణాళికలలో కేటాయించిన మొత్తాలను, ఇంతవరకు సాధించిన విజయాలను తమ అధ్యక్షోపన్యాసంలో శ్రీ గురుస్వామి సమీక్షించారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ ప్రిన్సిపాలు శ్రీ ఎస్. వి. అయ్యర్ పారిశ్రామికులకూ, కార్మికులకూ మధ్య సత్సంబంధాలు నెలకొల్పు వలసిన అవశ్యకతను వివరించారు.

జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి శాసనసభ్యుడు శ్రీ జి. వెంకటస్వామి కూడా

అల్జీరియాలో బాంబు పేలుడు

అల్జీర్సు, జనవరి 22

అల్జీర్సుకు నైరుతి దిశలో 37 మైళ్ళ దూరంలో ఉన్న బ్లీడాఅనే పట్టణంలో నడివీధిలో నేడొకబాంబు పేలిన ఫలితంగా 5 మంది ముస్లిములు గాయపడినట్లు తెలుస్తున్నది. గాయపడినవారిలో ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు.

నిన్నటిరోజున బ్లీడాలో జరిగిన ప్రదర్శనలలో తుపాకి గుండుకు గురియై 14 సంవత్సరాల ముస్లిం బాలిక మరణించినది ఇద్దరు యూరపియన్లకు గాయాలు తగిలాయి

రిపబ్లిక్ దినోత్సవం

అమెరికా ప్రజల అభినందనలు

న్యూఢిల్లీ, జనవరి 22

సాన్‌ఫ్రాంసిస్కో నగర్ మేయరు శ్రీ జార్జ్‌క్రిస్టఫర్ 1961 జనవరి 26 భారతరిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో ఒక అధికార ప్రకటన వేశారు.

ఈవేళ ఇక్కడికందిన సమాచారాన్నిబట్టి ఈ అధికార ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

"భారత అమెరికా ప్రజలమధ్య తరతరాలుగా వాణిజ్యమైత్రీ సంబంధాలు ఉండటంవల్లను,

"ప్రస్తుతం 4 వేల భారతీయ విద్యార్థులు అమెరికాలో అధ్యయనం చేస్తున్నందువల్ల దాదాపు ఏడువేల మంది భారతీయులు అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్నందువల్లను,

"సాన్‌ఫ్రాన్సిస్‌కో భారతీయుల మైత్రిని అత్యధికంగా పొందినందువల్లను,

"సాన్‌ఫ్రాన్సిస్‌కో ప్రజలు భారత రిపబ్లిక్ 11 వ వార్షికోత్సవ శుభసమయాన భారతీయులతోపాటు ఆనందోత్సవాలను జరుపుకొనబోతున్నారు కనుకను,

"సాన్‌ఫ్రాన్సిస్‌కోకు చెందిన జార్జి క్రిస్టఫర్ అను నేను ప్రజాభిమానం చూరగొన్న భారత రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాదుకు, అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిన భారత ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు యీ శుభసమయాన హృదయపూర్వక అభినందనల నందజేస్తున్నాను."

భారత కాన్సిల్ జనరల్ శ్రీ ఆంథోని మెన్సెస్‌కు జార్జిక్రిస్టఫర్ ఈ సందేశాన్ని అధికారికంగా పంపించారు.

వినిర్మలాకాశం

భారత రష్యాల సంబంధాల అభివర్ణన

మాస్కో, జనవరి 23

మేమాలు లేని నిర్మలాకాశము అని భారత రష్యాల సంబంధాన్ని నిన్న రష్యాలో భారత రాయబారి శ్రీ కె పి యన్ మీనన్ వర్ణించారు. రాబోయే రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఒగోన్యోక్ అనే పత్రికయే ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నటు టాస్ వార్తా తెలియ జేసింది.

భారత రష్యాలమధ్య సంబంధాల అభివృద్ధి ఉత్తరార్థంలో జరిగిన చెప్పుకోదగ్గ ఘనకార్యమని. అన్నిచోట్లా అది ప్రతిబింబించిందని అయన అన్నారు.

అస్సాంలో కాంగ్రెస్ అధ్యక్షుని పర్యటన

కాచార్ ప్రజలపట్ల సంజీవరెడ్డి సానుభూతి

గౌహతి, జనవరి 23

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవ రెడ్డి సిల్చార్‌నుంచి విమానంలో నేడిక్కడకు వచ్చారు. శ్రీ సంజీవ రెడ్డి వెంట అస్సాంప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సిద్ధినాథశర్మ. ఉపాధ్యక్షుడు శ్రీ ప్రఫుల్ల గోస్వామిగార్లు కూడా ఉన్నారు బోర్జార విమానాశ్రయంలో శ్రీ రెడ్డికి అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శరత్‌చంద్ర సింఘా ప్రభృతులుస్వాగతమిచ్చారు సిల్చార్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు విలేఖరులతో ప్రసంగిస్తూ సిల్చార్. కరీంగంజి హైలాకండి జిల్లాకాంగ్రెస్ సంఘాలు తమకు మణిపూర్, త్రిపుర కాంచార్‌లలో కలపి ప్రత్యేకప్రదేశ్ కాంగ్రెస్ సంఘాన్ని ఏర్పాటు చేయులని చేసిన విజ్ఞప్తిని అంగీకరించే విషయమయి ఆలోచిస్తున్నానని అన్నారు కాచార్ ప్రజల మనస్సులు గాయపడ్డాయని తనపర్యటనలో గ్రహించ గలిగానని. ఈ గాయాన్ని మాన్పడానికి తగు చర్యలు అవసరమని అయన అన్నారు. డిబ్రుగర్, కలకత్తాల మీదుగా శ్రీ రెడ్డి ఈ నెల 24 వ తేదికి తిరిగి ఢిల్లీ చేరుకుంటారు

ప్రముఖ బోరీముల్లా శ్రీ తాహెర్ భాయి ఈ నెల 20 న హుస్సేనీ ఆలంలోని తమ స్వగృహంలో తమ 37 వ ఏట దివంగతులైనారు జనవరి 23 న 'జయాదశ్' (అంత్యక్రియలు) హుస్సేనీ ఆలం సరాయ్‌లో జరుగుతుంది

నిరాయుధీకరణ

కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో ముఖ్యచర్చనీయాంశం

లండన్, జనవరి 23

మార్చి 9 న ప్రారంభమయే కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో నిరాయుధీకరణ సమస్య పరిష్కారానికి నూతన మార్గాలు అన్వేషించనున్నట్లు నేడు అధికార వర్గాలలో అన్నారు.

ఈ సమావేశానికి బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ అధ్యక్షత వహిస్తారు.

ఇదే సమయంలో న్యూయార్కులో ఐక్యరాజ్య సమితి సాధారణ సమావేశం కూడా ప్రారంభ మవుతుంది. అక్కడా ఇదే సమస్యను చర్చిస్తారు

కృష్చేవ్, తదితర ప్రపంచ అగ్రనాయకులు యీ సమావేశానికి కూడా హాజరు కాగలరని ఇక్కడి రాజకీయ వేత్తలు ఊహాగానాలు చేస్తున్నారు.

ఇప్పటి కప్పుడే కొందరు కామన్వెల్తు ప్రధానులు కామన్వెల్తు వ్యవహారాల కార్యదర్శి శ్రీ డన్‌కన్ శాండీస్‌తో యీ విషయాలు చర్చించారు.

ఆస్ట్రేలియా నుంచి 5 వేల టన్నుల పాలపొడి

కాన్బెర్రా, జనవరి 23

భారతదేశం కోరినందున ఆస్ట్రేలియా ఈ సంవత్సరం 5 వేల టన్నుల పాలపొడిని విరాళంగా పంపడానికి అంగీకరించిందని ప్రధాని మెంజీస్ నేడు ప్రకటించారు.

బొంబాయి, కలకత్తాలలో గల రాష్ట్ర ప్రభుత్వాల పాలనరక్షరా కేంద్రాలలో ఈ పాలపొడిని వినియోగించగలరు ఈ పాలపొడి ఖరీదును భారత దేశాభివృద్ధి ప్రణాళికలకే వినియోగించ గలరని కూడ శ్రీ మెంజీస్ వివరించారు.

జర్మను చిత్రంలో భారత జాలర్లు

బొంబాయి, జనవరి 22

ప్రప్రథమంగా భారత కుటుంబ జీవితాన్ని జర్మనీ చిత్రంలో చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రానికి "గోరి" అని నామకరణం చేశారు.

చిత్ర కథా సంగ్రహం ఇది:

జర్మనీఓడ ఒకటి సముద్రంలో మునిగిపోవటంతో. దైవానుగ్రహముతో ఒక జర్మన్ బాలిక బ్రతికి బయటపడి. మనదేశజాలరికి దొరుకుతుంది. జాలరి దంపతులు ఆ బాలికకు "గోరి" అని నామకరణం చేసి పెంచి పెద్దజేస్తారు.

ఆ ప్రాంతంలోనేఉన్న ఒక జర్మను డాక్టరు అది గమనించి తన నిజ తల్లిదండ్రులవద్దకు వెళ్ళిపొమ్మని గోరిని ప్రోత్సహిస్తాడుఅందుకామె ఇష్టపడదు కాని ఎలాగో చివరికి డాక్టరు ప్రోద్బలంతో జర్మనీవెళ్ళి తన తల్లిదండ్రులను కలుసుకొంటుంది. కాని తన్ను పెంచిన భారతదేశ తల్లిదండ్రులవలె నిజ తల్లిదండ్రులవద్ద ప్రేమాదరాలను చూరగొనకపోవడంతో, డాక్టరును వివాహమాడి తిరిగి భారతదేశ తల్లిదండ్రుల వదకే వస్తుంది.

ఈ చిత్ర నిర్మాణబృందం ప్రస్తుతము బొంబాయిలో ఉంది మూడింట ఒక భాగం చిత్రాన్ని భారతదేశంలోను తక్కినదాన్ని జర్మనీలోను తీస్తారు మొదట జర్మనీభాషలో తీసి తరువాత ఇంగ్లీషు. హిందీలోకి 'డబ్' చేస్తారు.

జాలరి దంపతులు పాత్రలను మనదేశంవారు నిర్వహిస్తున్నారు. ఆ పాత్రలకు సినిమా రంగంలో ఉన్నవారిని యెన్నుకోక జాలరి వృత్తిలో ఉన్నవారినే తీసుకొన్నట్లు చిత్రనిర్మాత తెలియజేశారు.

గూఢచారి నేరానికి జోర్డాన్‌లో 8 మందికి యావజ్జీవ కారాగారం

జెరూసలేం (జోర్డాన్ ప్రాంతం) జనవరి 23

శత్రువు తరఫున గూఢచారి కార్యకలాపాలు జరిపిన నేరానికి 'ఇరాన్ దేశ భద్రతా వ్యవహారాల న్యాయస్థానం 8 మంది యావజ్జీవ కారాగార శిక్ష విధించినది వీరి శిక్షాకాలంలో కఠినమైన పనిచేయించాలని కూడా ఈ న్యాయ సానం నిర్ణయించినది. మరో 22 మందికి ఇదే నేరానికి 15 సంవత్సరాల జైలు శిక్ష విధించినది.

కాకరపర్రు

పాకిస్తీనదనంలో లలిత కళా సమితి యాజమాన్యమున భోగి పండుగనాడు స్వర్గీయ కవి సార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి స్మారకసభ జరిగింది.

విద్వాన్, కవికిశోర శ్రీ శంకర ప్రసాద్ (ఆంధ్రాధ్యాపకులు. నిడుబ్రోలు కళాశాల) ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ పురాణపండ పోమయాజులు, కె సుబ్రహ్మణ్యశర్మ మున్నగువారు శ్రీ శాస్త్రిగారి సారస్వత సేవను కొనియాడారు.

న్యూ సైన్సు కళాశాలకు ప్రభుత్వ భవనాల స్వాధీనం

:(0):

కేంద్ర ప్రభుత్వాధీనంలో ఉన్నవాటిని కూడా ఇప్పించడానికి కృషి: ముఖ్యమంత్రి హామీ

హైదరాబాదు, జనవరి 23

ప్రస్తుతం న్యూసెన్సు కళాశాల అధీనంలో ఉన్నప్రభుత్వభవనాలను కళాశాల అధికార్లకు అప్పగిస్తామని నిన్న సాయంత్రం ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య హామీ ఇచ్చారు ఈ భవనాలకు అనుకుని తపాలాశాఖవారి అధీనంలో ఉన్న భాగాన్ని కూడా కళాశాల వారికి ఇప్పివేయ వలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అరించగలమని కూడా అయన తెలియజేశారు.

హైదరాబాదు నగరంలో వివిధ సాంఘిక సాంస్కృతిక సంస్థల కార్యకర్తల, పోషకుల సమావేశంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి పైవిధంగా హామీ ఇచ్చారు. యీ సమావేశం ముఖ్యమంత్రి నివాసస్థలమైన గ్రీన్‌లాండ్స్‌లో మొన్న జరిగింది.

న్యూసైన్సు కళాశాల, నృపతలింగ ఉన్నత పాఠశాల భవన నిర్మాణ నిధులకు సహకరించడానికి ఫిబ్రవరి 5 న కుమారి వైజయంతిమాల నృత్య ప్రదర్శనం ఏర్పాటు చేయడానికి సమావేశం నిర్ణయించింది

ప్రణాళికా ప్రగతి కార్యక్రమంలో సైన్సు సాంకేతిక విద్యా పట్టభద్రులు సహాయపడవలసిన ప్రధాన పాత్రను వివరిస్తూ శ్రీ సంజీవయ్య ప్రభుత్వం విశ్వకళా పరిషత్తు అధికారులు, యీ రంగం అభివృద్ధికి తగు విధంగా సహకరించాలన్నారు యీ సంస్థల సహాయార్థం జరిగే నృత్య ప్రదర్శనానికి ప్రభుత్వం అన్ని విధాల సంపూర్ణంగా సహకరిస్తుందని, ప్రభుత్వోద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అర్థించారు నగరంలో అనేక విద్యా సంస్థలు తలెత్తి పుష్పించి ఫలించడానికి నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్ జి యస్, మెల్కోటే కార్యదీక్షను ముఖ్యమంత్రి ప్రశంసించారు.

ఈ ఉభయవిద్యాసంస్థల నిర్వాహక సంఘ అధ్యక్షుడు డాక్టర్ జి. యస్ మెల్కోటే ఈ సంస్థల సంగ్రహ చరిత్రను సమీక్షిస్తూ తృతీయ ప్రణాళికా వ్యవసరాలను పూర్తి చెయ్యడానికి సైన్సు సాంకేతిక కళాశాలలో సీట్లు హెచ్చించాలని యీ మధ్య ప్రభుత్వం చేసిన ఉత్తరువును ప్రస్తావించారు. సీట్లు పెంచడంతోపాటు సిబ్బందిని ప్రయోగశాల సౌకర్యాలను క్లాసుగదులను కూడా విస్తృతం చేయవలసి ఉంటుంది కనుక ప్రజలు ప్రభుత్వం విశ్వవిద్యాలయాధికార్లుతగు విధంగా ఆర్థిక సహాయం చేయాలని అయన విజ్ఞప్తి చేశారు.

ఉభయసంస్థల నిర్వాహకసంఘం ఉపాధ్యక్షులు మాజీమంత్రి శ్రీ జి. వి. నరసింగరావు కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణా దళిత జాతి సంఘం

హైదరాబాదు, జనవరి 23

తెలంగాణా దళితజాతి సంఘం నగర, జిల్లాశాఖలు, ఉపసంఘాల కార్యకర్తల సమావేశం శ్రీ జె హెచ్. కృష్ణమూర్తి అధ్యక్షతన మొన్న జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య పాల్గొన్నారు.

నగరంలో జరుగనున్న అఖిల భారత శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యుల మహాసభ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ దళితజాతి సంఘ కార్యకర్త లందరూ ఈ సభల విజయానికి శక్తివంచనలేకుండా కృషిసలుపాలని శ్రీ సంజీవయ్య అభ్యర్థించారు.

మహాసభల ఏర్పాట్లలో ఎదురౌతున్న కొన్ని ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికితెస్తూ ముఖ్యమంత్రి సహాయసహకారాలను శ్రీ కృష్ణమూర్తి అర్థించారు.

యీ మహాసభలు జరుగుతున్నప్పుడే అఖిల భారత దళితజాతి సంఘం కార్యవర్గ సమావేశాలుకూడా జరుగుతాయని, కేంద్ర ప్రణాళికా సహకారశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి అధ్యక్షతన జరిగే యీ సమావేశాలలోరైల్వేమంత్రి శ్రీ జగ్జీవనరాం పాల్గొంటారని శ్రీ కృష్ణమూర్తి విశదం చేశారు.

అంతకుముందు తెలంగాణా దళిత జాతి సంఘ ప్రధానకార్యదర్శి ముఖ్యమంత్రికి స్వాగతంచెపుతూ మహాసభల విజయానికి తమసంఘం సంపూర్ణంగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. శ్రీయుతులు శంకర్‌లాల్ సక్సేనా, బి. ఎమ్. రాజులుకూడా పై సమావేశంలో ప్రసంగించారు.

ఇంగ్లాండుకుచెందిన అంతర్జాతీయ క్రైస్తవప్రచారకులు శ్రీ పేటర్ స్కాడర్స్ సికిందరాబాదు వైడబ్ల్యు. సి. ఏ. హాలులో జనవరి 28 నుండి 30వరకు, ఫిబ్రవరి 6 నుండి 11వరకు రోజూ సాయంకాలం 6 గంటలకు క్రైస్తవప్రచారం చేస్తారు.

అఖిలభారత హరిజన గిరిజన శాసనసభ్యుల సమావేశం

24న ఏర్పాట్లనుగురించి పరిశీలన

హైదరాబాదు జనవరి 22

హైదరాబాదులో జరుగనున్న అఖిలభారత హరిజన గిరిజన శాసనసభ్యుల మహాసభ ఏర్పాట్లనుగురించి చర్చించేందుకు 24 సాయంకాలం 6 గంటలకు మహాసభ ఆహ్వానసంఘ కార్యాలయంవద్ద హరిజన కార్యకర్తల సమావేశం జరుగుతుంది

సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షతవహిస్తారు

జాతీయ ఐక్యతే కమ్యూనిస్టుల లక్ష్యం

శ్రీ అజయ్‌ఘోష్ ఉద్ఘాటన

సికిందరాబాద్ జనవరి 23

దేశంలోని అభ్యుదయ వాదులంతా – కాంగ్రెస్‌లో ఉన్నా కాంగ్రెస్ వెలుపలవున్నా–జాతీయ ఐక్యతను కాపాడేందుకు ఏకం కావాలని అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ ఇక్కడి హైస్కూలు మైదానంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు

శ్రీ అల్వారుస్వామి సభ కధ్యక్షత వహించారు

జాతీయ ఐక్యతకోసం ఇదివరలో కాంగ్రెస్‌కృషి చేసింది. ఇప్పుడా పనిని కాంగ్రెస్ చేయలేకపోతున్నది అయితే కమ్యూనిస్టుపార్టీ ఒక్కటే ఆ పని చేయగలదని నేను చెప్పటం లేదు అభ్యుదయ శక్తులన్నీ ఏకమైతేనే యీపని సాధ్యం కాగలదు" అన్నారు శ్రీ అజయ్‌ఘోష్

కాంగ్రెస్‌లోని విభేదాలను ప్రస్తావించి ఐకమత్యంలేని కాంగ్రెస్ ప్రజల యోగక్షేమాలు విచారించలేదని, కాంగ్రెస్ సోషలిజంలో కాంగ్రెస్‌వారికే విశ్వాసంలేదని, వారి సోషలిజమంతా బూటకమని శ్రీ సాంబమూర్తి [illegible] వర్ణన చేశారు.

పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెసు విజయం

ఇందుర్తి. రాజోలు ఫలితాలు

మహబూబాబాదు, జనవరి 23

మహబూబాబాదు తాలూకాలోని మహబూబాబాదు పంచాయితీసమితికి చెందిన రాజోలు ఇందుర్తి పంచాయితీ ఎన్నికలు, నెల్లికుదురు నిన్న మితి ప్రాంతం పంచాయితిఎన్నికలు నిన్న ప్రశాంతంగా సమాప్తమైనాయి.

రాజోల్లులో పన్నెండు సానాలకు 8 కాంగ్రెసుకు, 4 కమ్యూనిస్టులకు లభించాయి ఒక స్వతంత్రుడు. మరో కమ్యూనిస్టు డిపాజిట్లు కోల్పోయారు.

ఇందుర్తి పంచాయితీలోని మొత్తం పన్నెండు స్థానాలను కాంగ్రెస్ గెలుచుకున్నది.

అబ్బాయిపాలెం సమితికి చెందిన పెద్దమ్పారం పంచాయితీకి 12 స్థానాలకుగాను 42 గురు అభ్యర్థి పత్రాలను దాఖలుచేయగా రిటర్నింగు అధికారు నాలుగింటిని న్యూక్లియస్‌లో తృణీకరించారు.

ఆఫ్రికాలో బైబిల్ ప్రచారోద్యమం

లండను జనవరి 23

బ్రిటిష్, విదేశబైబిలు సంస, పెద్దయెత్తున ఆఫ్రికాలో క్రైస్తవ ప్రచారం కొనసాగించ బోతున్నారు ఆఫ్రికా ఖండంక్రైస్తవ మతానికి ఒక సవాలు అక్కడున్న 20 కోట్ల జనాభాలో 8 కోట్లు మాత్రమే క్రైస్తవులు మహమ్మదీయులు యెక్కువ మోత్స్యూ మార్క్రలూకా, జాన్‌బోధనలను 65 ఆఫ్రికను భాషలలోనికి అనువదించి 10 లక్షల ప్రతులను ఆ ఖండంలో పంచబోతున్నారు మొదటి 60,000 ప్రతులు అప్పుడే బ్రిటన్ ముద్రణాలయంలో సిద్ధంగా ఉన్నవి ఆఫ్రికా ఖండంలో అక్షరాస్యత ఇప్పుడిప్పుడే పెరుగుతుండడంవల్ల, పుస్తకాలకు గిరాకీ వైనాసరే వారు తహతహలాడు తుండడంవల్ల యీ ప్రచారోద్యమం సఫలవంతమౌతుందని బైబిలుసంస్థ ఆశిస్తున్నది

యీ ప్రచారోద్యమం వచ్చే క్రిస్టమస్ నుండి ప్రారంభం అవుతుంది

మహారాష్ట్రలో కుటుంబనియంత్రణ

:(0):

200 కేంద్రాల ఏర్పాటు

బొంబాయి, జనవరి 23

మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలలో 200 కుటుంబ నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చెయ్యటం ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వం ఒక ప్రత్యేక కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభించినదని మహారాష్ట్ర ప్రజారోగ్య శాఖ మంత్రి శ్రీ తత్యారావ్ లాన్ నిన్న ఇక్కడ అన్నారు

నగరంలో ఒక మహిళా సంస ఏర్పాటు చేసిన ఆరోగ్య కేంద్రానికి ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు' ఈ మధ్య రాష్ట్రంలో నిర్వహించబడిన 'కుటుంబ నియంత్రణ మాసం' కాలంలో రాష్ట్రంలోని కుటుంబ నియంత్రణ కేంద్రాలలో 15 వేల మంది శస్త్ర చికిత్సలు చేయించుకున్నారని కూడా ఆయన అన్నారు

లంక అధికార భాషకు నిరసనగా తమిళుల సత్యాగ్రహం

కొలంబో, జనవరి 22

శ్రీలంకలో సింహళ భాషను అధికార భాషగా చేసినందుకు నిరసనగా తమిళం మాట్లాడే ఉత్తర, తూర్పు ప్రాంతాలలో యీ నెలాఖరుకు నుంచీ సత్యాగ్రహాన్ని ప్రారంభించటానికి ఫెడరల్ పార్టీ 7 వ వార్షిక సమావేశంలో నిశ్చయించారు

జాఫ్నాలో యీ సమావేశం జరిగింది అయిదు తీర్మానాలు చేశారు శ్రీలంక పౌరసత్వ నిబంధనలను తొలగించి. శ్రీలంకనే తమ స్వదేశంగా చేసుకొని పనిచేస్తున్న భారతీయులకు పౌరసత్వ హక్కులు కల్పించాలని ఒక తీర్మానంలో కోరారు

సింహళ ప్రాంతాలలోని తమిళుల పెటుబడిని ఉపసంహరించుకొని తమిళ ప్రాంతాలలో పెట్టాలని మరోతీర్మానం చేశారు

మరోతీర్మానంలో తమిళులలో పాటిస్తున్న అస్పృశ్యతను ఖండించారు

ప్రభుత్వంతో జరిపే వ్యవహారాలన్నీ తమిళంలోనే జరపాలని కూడా తీర్మానించారు.

కాశ్మీరులో కమ్యూనిస్టుల ఎత్తులు

(ఒక ప్రత్యేక విలేఖరి)

భారత కమ్యూనిస్టు పార్టీ. దేశ స్వాతంత్ర్యానంతరం కాశ్మీరులో తమ శాఖను నెలకొల్పడానికి పూనుకోకపోవడం కాశ్మీరు రాజకీయ రంగం యొక్క ఒక ప్రత్యేకత అయినా, యీపార్టీకి చాలా అనుయాయులను కాశ్మీరులో విశేషపరుచుకొని ఉండటం అంతకన్నా ప్రత్యేకత

ఈ మధ్య ప్రజాస్వామ్య జాతీయ మహాసభ, ప్రభుత్వ జాతీయ పక్షంలో విలీనం కావడంవల్ల, కమ్యూనిస్టులు ఏకాకులై పోయినారు అందువల్ల వారి భవిష్యత్ కార్యక్రమాన్ని గురించి అనేక ఊహాగానాలు బయలుదేరాయి

స్వతంత్ర కాశ్మీరు అనే సిద్ధాంతాన్ని ముందుగా కమ్యూనిస్టులే ప్రతిపాదించారు షేక్ అబ్దుల్లాకు వీరు సన్నిహితులు సలహాదార్లు రాజకుటుంబంపైల అబ్దులా చాలా వ్యతిరేక వైఖరి నవలంబించారు. రాష్ట్ర అధినేతను 'రాజప్రముఖ్' అని పిలవనిరాకరించాడు 'మహారాజ' అని కూడా పిలవటానికి అంగీకరించలేదు ఇవన్నీ కమ్యూనిస్టుపార్టీ ప్రభావం వీరిపై విశేషంగా ఉన్నదనటానికి నిదర్శనాలుగా భావించబడ్డాయి.

అంతే కాదు. స్వాతంత్ర్యం సిద్ధించిన నాటినుంచీ కాశ్మీరులో అధికారం చలాయించిన జాతీయ మహాసభకు ఆ రోజుల్లో కమ్యూనిస్టు ధోరణి ప్రజలలో ఉన్నట్లు కనిపించింది వారు అనుసరించిన వ్యవసాయ విద్యా కార్యక్రమాలు కేరళలో మూన్నాళ్ళ పటపగలు ప్రభుత్వమేలిన కమ్యూనిస్టు పార్టీకి కూడా అయాయ కలిగించేటుగా ఉన్నాయి

ఆ రోజుల్లో కమ్యూనిస్టు సిద్ధాంతాలను కాశ్మీరులో ఆచరణలో పెట్టేటప్పుడు. రాష్ట్రంలో కమూనిస్టుపార్టీ శాఖలేదు జాతీయ మహాసభలోనే చేరి, యీ పార్టీ వ్యవహరించినట్లు కనబడింది 'కనబడటమేకాదు' నిజంగానే అలా వ్యవహరించింది కూడా

కొంతకాలంపిమ్మట. కొన్ని పాశ్చాత్యదేశాలు కూడా స్వతంత్ర కాశ్మీరు సిద్ధాంతాన్ని బలపరచటం ఆరంభించేసరికి యీ విషయం స్పష్టమైంది. పార్టీ ధోరణి తలక్రిందయింది జాతీయ మహాసభను. షేక్ అబ్దుల్లాను సామ్రాజ్యవాద తొత్తులుగా నిందించనారంభించారు.

ఈ సమయంలో శ్రీ జి యం సాదిక్ జాతీయ మహాసభనుంచి వీలిపోయి, ప్రజాస్వామ్య జాతీయ మహాసభను ఏర్పాటుచేశారు ఈపక్షం ప్రజాస్వామ్య ప్రతిపక్షంగా వ్యవహరించాలనే లక్ష్యంతో ప్రారంభమయింది అలాగే వ్యవహరించింది కూడా కమ్యూనిస్టులు కూడా జాతీయ మహాసభ నుంచి వీలిపోయి ప్రజాస్వామ్య జాతీయ మహాసభలో చేరిపోయారు

సాదిక్ మాతృ సంస్థలో ప్రవేశించినా, ఆయన అనుయాయులైన కమ్యూనిస్టులు మాత్రం ఆయన చూపిన మార్గాన్ని అనుసరించలేదు. ఇప్పుడు కమ్యూనిస్టులు, తాము ఏకాకులమయామనే భావాన్ని కల్పించటానికి ఎందుకు ప్రయత్నిస్తున్నారు అని ప్రశ్నించవచ్చు.

కాశ్మీరులో నిజంగా కమ్యూనిస్టు ఉద్యమం లేదని కొందరు పరిశీలకులు భావిస్తున్నారు ఒకవేళ ఉన్నా వారి పలుకుబడి అంతగా చెప్పుకోదగింది కాదంటున్నారు.

జాతీయ మహాసభ వ్యవహరించిన రీతి, కమ్యూనిస్టులు చాటుకొనేందుకు ఏమీ అవకాశం ఇవ్వలేదని ఈ పార్టీ ప్రభుత్వము కూడా కమ్యూనిస్టులకు ప్రజలను రెచ్చ కొట్టేందుకు వీలైన 'నినాదాన్ని' దేనినీ ఇవ్వలేదని కొందరు వాదిస్తున్నారు.

చివరకు, భారత కమ్యూనిస్టుపార్టీ కూడాతమ'అవామిదార్'అనే ఉరుదు వార పత్రికలో ప్రజాస్వామ్యజాతీయ మహాసభ,జాతీయ మహాసభ విలీనం కావడాన్ని సమర్థించాయనీ కాశ్మీరులో తమ పార్టీ కార్యకర్తల భవిష్యత్తును గురించి ఆలోచించకుండానే వీరు ఇలాంటి వైఖరిని అవలంభించారని మరి కొందరు వాదిస్తున్నారు.

ఈ విధంగా కాశ్మీరులో ప్రస్తుతానికి కమ్యూనిస్టు పార్టీకి ఏ కార్యక్రమం లేదనే అపోహను కల్పిస్తున్నారు, కాని యీ అభిప్రాయంలో ఒక ప్రధాన లోపమున్నది. కమ్యూనిస్టులు ఎప్పుడూ కూడా తమ అనుయాయులను అంధకారంలో వదిలేసి పూరుకోరు.

కమ్యూనిస్టుపార్టీ నిజంగా కాశ్మీరు నుంచి ఉపసంహరించుకోదలచినట్లయితే,వారు ప్రజా రంగంనుంచి విరమించుకొంటున్నామని ప్రకటించేందుకు వారి మార్గంలో అభ్యంతరాలే లేవు. లేక వారు సాదిక్ అలీని అనుసరించటానికైనా యెవరికి అభ్యంతరం లేదు.

కాని అసలు విషయం అది కాదు. ప్రజాస్వామ్య జాతీయపక్షం,జాతీయ పక్షం విలీనీకరణంలో వీరిని వదిలేయటమంటే, వారికి రాబోయే ఎన్నికలమీద దృష్టి ఉన్నదని అర్థం.

10 సంవత్సరాలలో విదేశ ఆర్థిక సహాయాలకు స్వస్తి

:(0):

శ్రీ మొరార్జీదేశాయ్ వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 23

విదేశాల సహాయంలేకుండనే ఆర్థికాభివృద్ధి కృషి కొనసాగించగల స్థితికి దేశం 10 సంవత్సరాలలో చేరుకొనగలదని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నిన్న ఇక్కడ అన్నారు.

ప్రస్తుతం అనేక మిత్రరాజ్యాలనుంచి భారతదేశం సహాయం స్వీకరిస్తున్నదని ఆయన వివరించి "నాలుగవ పంచవర్ష ప్రణాళిక పూర్తయ్యేటప్పటికి దేశంలో సుస్థిరమైన, స్వయంగా అభివృద్ధిని సాధించగల ఆర్థికవ్యవస్థ నెలకొనాలన్నదే ప్రణాళికా నిర్మాతల లక్ష్యమని ఆయన వివరించారు.

ప్రణాళికా వారోత్సవ కార్యక్రమాల ముగింపు సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

దేశం ఆత్మగౌరవం విషయంలో రాజీ పడనంతవరకు విదేశాలనుంచి సహాయం స్వీకరించడంలో తప్పేమీ లేదని, అయినప్పటికీ ఇటువంటి సహాయం స్వీకరించవలసిన స్థితిని తొలగించుకొనడమే కాక, అవసరంలో ఉన్న దేశాలకు తోడ్పడే స్థితిని సాధించడం కూడా ఇండియా లక్ష్యమని ఆయన అన్నారు.

సినీతార నర్గీస్

బొంబాయి, జనవరి 22

రెండు సంవత్సరాల నుంచి అపురూపమైపోయిన ప్రఖ్యాత సినీతార నర్గీస్ తిరిగి రంగంలోకి ప్రవేశించింది.

ఆమె సోదరుడు నిర్మిస్తున్న 'రాత్ ఔర్ దిన్' చిత్రంలో నర్గీస్ నాయిక పాత్రను నిర్వహిస్తుంది. ప్రదీప్‌కుమార్ నాయకుడుగా నటిస్తాడు. చిత్రానికి దర్శకుడు సత్యేన్‌బోస్.

శంకర్, జైకిషన్ ఈ చిత్రానికి సంగీతాన్ని కూరుస్తున్నారు.

బొంబాయి మేయరు శ్రీ వి. యస్. దేశాయ్ యీ చిత్రానికి ప్రారంభోత్సవం చేశారు.

లీలామిశ్రా, యస్. యన్. బెనర్జీ, రంజనకదం (క్రొత్త తార) ఈ చిత్రంలో నటిస్తారు.

శక్తిచిత్రవారి "చైనా టౌను" లో షమ్మీకపూర్ రెండు వైరుధ్య పాత్రలను నిర్వహిస్తున్నారు. దొంగగాను, దొరగాను కూడ వారే నటిస్తున్నారు.

ఈ చిత్రంలో చైనా పట్టణంలోని దృశ్యాలనుకూడ చిత్రీకరించారు.

షకీలా, షమ్మీకపూర్‌కు జంటగా నటిస్తోంది. హెలెన్ చైనా నాట్యకత్తె పాత్రను నిర్వహిస్తోంది.

చైనా ప్రముఖ నటుడు శ్రీ చాంగ్ బెంగాలీ నటుడు శ్రీ బిమన్ బెనర్జీ ప్రప్రథమంగా ఈ హిందీచిత్రంలో నటించడం విశేష విషయం.

ఈ చిత్రానికి సంగీతాన్ని రవి నిర్వహిస్తున్నారు. కథ: రంజన్ బోస్. మాటలు: రాజేంద్రగౌర్.

ప్రఖ్యాత హిందీ గాయకుడు తలత్ మహమ్మద్ ప్రప్రథమంగా మరాటీ చిత్రం "పుత్ర వహ్వా ఐసా" లో నేపథ్యగానం చేశాడు.

కవి శ్రీ సాహ్‌లా రామ్ ఈ పాటను రచించాడు. సంగీతాన్ని వసంతప్రభు కూర్చాడు.

కొడుకే తండ్రిని చంపటం, ఆ నేరాన్ని తల్లిమీద వేసుకోవడం ఈ చిత్రకథలోని విశేష విషయం.

తల్లిగా రత్నమాల, కొడుకుగా వివేక్ నటిస్తున్నారు.

అశోక్ కుమార్ కార్యదర్శి శ్రీ డి. ఎస్. జోషి ఈ చిత్

అధికారపక్షంలో వర్గరాజకీయాలు

—:(o):—

కొమింటాంగ్ చరిత్ర ఇండియాలో పునరావృత్తం కావచ్చని మైసూరు శాసనసభ సభాపతి హెచ్చరిక

మైసూరు, జనవరి 23

భారతదేశంలోని అధికారపక్షంలో ఉన్న అంతరంగిక వివాదాలు, వర్గరాజకీయాలవల్ల కొమింటాంగ్ చైనాలో ఏర్పడిన పరిస్థితివంటిదే భారతదేశంలోనూడా ఏర్పడవచ్చునని మైసూరు శాసన సభా సభాపతి శ్రీ యస్. ఆర్. కాంతి మైసూరు జిల్లా పత్రికారచయితల మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ, హెచ్చరించారు.

యీ సభ నిన్నటిదినం నంజన్‌గుడ్‌లో జరిగింది స్థానిక దినపత్రిక సంపాదకుడు శ్రీ అగరాం రంగయ్య సభకు అధ్యక్షత వహించారు

ప్రజాస్వామ్యం విజయవంతంగా పనిచేయాలంటే బలమైన ప్రతిపక్షం అవసరం అనీ, అలాంటి ప్రతిపక్షం నేడు దేశంలో కరువైపోవడం విచారకరమని శ్రీ కాంతి తన ప్రారంభోపన్యాసంలో ఉద్ఘాటించారు దేశంలో ఇలాంటి ప్రతిపక్షం లేకపోవటంవల్ల, కాంగ్రెస్‌లోనే అధికారంకోసం తాపత్రయపడేవర్గాలు బయలుదేరాయన్నారు.

కేరళలో కాంగ్రెస్, ప్రజాసోషలిస్టుపక్షాలమధ్య పొత్తును ప్రస్తావించి, రెండుపక్షాలకుకూడా తమలో తాము వివాదాలుపడితే కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తారని తెలియటంవల్లనే యీ పొత్తు ఇంకా కొనసాగటానికి కారణమన్నారు.

"మనం ప్రజాస్వామ్యానికే కనుక కట్టుబడిఉంటే, మనలోపాలను సవరించుకోటానికి మార్గాలు పరిశోధించాలి. ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా కొనసాగించడానికి, అవసరమైతే, రాజ్యాంగాన్ని సవరించడానికి కూడా వెనుకాడకూడదు" అన్నారు ప్రభావతి.

మైసూరు జిల్లాలోని అన్నితాలూకాలనుంచీ 60 మంది పత్రికారులు యీ సమావేశానికి హాజరైనారు.

కుత్సితాభిప్రాయాలు వ్యాపింపజేస్తూ రూపుమాపేందుకు పత్రికారచయితలు ప్రభుత్వంతో సహకరించాలన్నారు. అధికారంలో ఉన్న పక్షంకాని, కార్యనిర్వాహక శాఖగాని రాజ్యాంగం ఇచ్చిన హక్కులను విస్మరించకుండా జాగ్రత్తలువహించి, ఆ హక్కులను పరిరక్షించాలని రచయితలకు విజ్ఞప్తిచేశారు. మంత్రులు [illegible] అనుకూల ప్రాముఖ్యతగలిగిన పత్రికల్లో బోలెడంత [illegible] దీనికి [illegible]ం, మంత్రు[illegible] వ్యసనంగాలు [illegible]రించకపో[illegible]కల కిచ్చే [illegible]ర్గం [illegible]రనే భయ[illegible] కాంతి [illegible]. [illegible]తిలకు, [illegible]గణాలను [illegible] చి, [illegible]మెంట్లు [illegible] ఒక [illegible]సంహామ్ [illegible]ంచాలని [illegible] సూచించా[illegible]లో పని[illegible]లేకరులకు [illegible]క్షణ తరగ[illegible] పత్రికాధి[illegible] ఏర్పాటు[illegible]లని కూడా [illegible]న సూచించా[illegible] ఇర్పలిజంలో [illegible]డిప్లామాకోర్సు[illegible] ప్రారంభించా[illegible] మైసూరు [illegible] విద్యాలయానికి [illegible]ప్తి చేశారు.

ఎలిజబెత్ రాణి మృగయా వినోదం

(1 [illegible] తరువాయి)

అంతకుముందు వచ్చిన సమాచారాన్ని [illegible]లి ఉన్న ప్రాంతాన్ని [illegible]నుగొన్న[illegible], అది వేటబసకు సమీపంలో ఉన్నట్లు రాణిబృందం [illegible]కి హు టాహు టి [illegible]స్తూ వట్లు తెలిసింది. [illegible]స్థానిక అధికారులకు తెలిపి [illegible]చారంవల్ల, పులి ఉన్న ప్రాంతాన్ని కనుగొన్నమాట నిజమేననీ, కాని అది పొదల్లోకి పారిపోయి అదృశ్యమైందనీ తెలుస్తున్నది మోతగాళ్ళు పెద్ద చప్పుళ్లు చేయటంతో, ఆ పులి పారిపోతూ కనిపించింది. [illegible] మళ్ళీ పొదల్లోకి పారిపోయింది. [illegible]ాన్, అమెజర్ చెరొక మంచె ఎక్కి అక్కడే కాచుకొని కూచున్నారు. కాని కొంతసేపైన పిమ్మట, వారు మంచెలుదిగి, వేటవసతి గుడారానికి తిరిగివెళ్ళారు.

ఈ వేట రేపు ఉదయం తిరిగి సాగుతుంది

ఈ వేట జరిగే అటవీ ప్రాంతం జయపూర్ మహారాజుగారి స్వంతఆస్తి ఇందులో లేళ్ళు, దుప్పలు, అడవి పందులు, ముళ్ళ పందులు విరివిగా వున్నాయని వ్యవహారం ఇక్కడ పెద్ద పులులు, చిరుత పులుల సంచారాలు కూడా చాలా వున్నాయి

వేట జరిగే ప్రాంతంలోనే అతిథులు విడిదికి 50 గుడారాలు నిర్మించి తగు వసతి సౌకర్యాలు, కాపలా యేర్పాట్లు చేశారు

సవాయి మాధవపూర్‌కు ఒకమైలు దూరంలో ముఖ్యమైన వేట విడిది వుంది దాన్ని 35 సంవత్సరాలక్రితం మహారాజా కట్టించారు.

అలహాబాదు మేయరుగా స్వతంత్రుని ఎన్నిక

అలహాబాదు, జనవరి 23

శ్రీ సి బి, రావు (స్వతంత్ర) యీవేళ అలహాబాదు మేయర్‌గా ఎన్నికైనారు

ఆయన తన ఒకే ఒక్క ప్రత్యర్థియైన శ్రీ ముక్ఫిఖా ఉల్లాను(స్వతం) 5 ఓట్ల తేడాతో ఓడించారు.

శ్రీ రావును ప్రజాసోషలిస్టు,సోషలిస్టు, జనజంఘ్ పక్షాలు కొందరు స్వతంత్రులు బలపర్చగా కాంగ్రెసు కొంతమంది స్వతంత్రులు శ్రీ ముక్ఫిఖాన్ను బలపర్చారు

విషయ వైవిధ్యగ్రంథాల హిందీ అనువాదాలు

ప్రచురణకు కేంద్రప్రభుత్వ విద్యాశాఖ నూతన పథకం

న్యూఢిల్లీ, జనవరి 23

సాధారణ భాషాజ్ఞానంగల హిందీ పాఠకుల కోసం వివిధ విషయిక గ్రంథాలను ఎన్నికచేసి, హిందీలోనికి అనువదించి ప్రచురించడానికి కేంద్ర విద్యాశాఖ ఒక కొత్త పథకాన్ని రూపొందించింది.

ప్రారంభంలో సాంకేతిక, సాంఘిక, విజ్ఞానశాస్త్రాలపై పుస్తకాలను ప్రకటించడానికి విద్యాశాఖ సంకల్పించింది అప్పుడే 20 విజ్ఞాన శాస్త్ర గ్రంథాలను అనువదించి ప్రచురించడానికి, యెన్నికచేసింది.

సాంకేతిక పదాలను హిందీలో ప్రచారం జెయ్యడం యీ పథకంలో ఒక భాగం వ్యక్తి ప్రచురణకర్తలు పేకరించిన అనువాద వ్రాత ప్రతులను నిపుణుల సహాయంతో విద్యాశాఖ పరిశీలించి ప్రభుత్వం పర్యవేక్షణక్రింద ప్రచురిస్తారు.

మొదటి ముద్రణలో 3,000 ప్రతులకు పైగా (ముద్రిస్తారు) అందులో మూడవ వంతు ప్రతులను ప్రభుత్వమే కొంటుంది.

దీనికోసం ప్రభుత్వం వ్యక్తి ప్రచురణ కర్తలనుండి టెండర్లను ఆహ్వానిస్తుంది.

10 లక్షల పౌనుల వజ్రాల గల్లంతు

విమానంలోరవాణాఅవుతుండగా జరిగిన వైనం

లండన్, జనవరి 23

బ్రిటన్ నుంచి సాధారణ బంగీగా పంపిని ఒక బంగీ జోహనస్‌బర్గ్ చేరేలోగా 10 లక్షల పౌనుల విలువగల వజ్రాల విమానంలోనే గల్లంతయిందనీ దక్షిణాఫ్రికా బ్రిటిష్ పోలీసులు బంగీగావిస్తున్నారు

దొంగల దృష్టికి రాకుండా రవాణా కావాలని యీ వజ్రాలను సాధారణ బంగీగా పంపారని తపాలాకార్యాలయంలోనేఎక్కడో పొరపాటు జరిగి పడివుంటుందని కొందరు భావిస్తున్నారు.

విదేశాలలో భారత భీమా సంస్థ శాఖలు

ఏర్పాటు చేయనున్నట్లు ఒక వివరణకర్త ప్రకటన

బొంబాయి, జనవరి 23

భారత జీవిత భీమాసంస్థ,త్వరలో అనేక దేశాలలో శాఖా కార్యాలయాలు ఏర్పాటు చేయ నిశ్చయించిందని ఒక వివరణ కర్త నేడు ప్రకటించారు

ప్రస్తుతం తూర్పుఆఫ్రికా, లండన్ మారిషస్ దీవులు, ఏడెన్ మలయా, సింగపూర్, హాంకాంగ్, ఫుజీ దీవులలో శాఖా కార్యాలయాలున్నాయి 1957 లో భారత జీవిత భీమాసంస్థ 810 లక్షల షిల్లింగుల విలువగల 5050 పాలసీలను విదేశాలలో సంపాదించింది 1959లో యీ వ్యాపారం 7912 పాలసీలకు, 1420 లక్షల షిల్లింగుల విలువకుపైగా పెరిగింది

యీ సంస్థ తూర్పు ఆఫ్రికాలో కొన్ని పథకాలకు పెట్టుబడులుకూడ ఇచ్చింది. అక్కడ వచ్చేరెండేళ్ళలో 15 కోట్ల షిల్లింగులవిలువగల భీమా వ్యాపారం చేయవచ్చునని ఆశిస్తున్నది.

విమానంకూలి ఇరువురి మరణం

హాస్టన్ (టెక్సాస్), జనవరి 23

నిన్న ఇక్కడకు 25 మైళ్ళ దూరంలోవున్న కటి పట్టణం దగ్గరి, ఒక పొలంలోవ్యక్తి యాజమాన్యంలో వున్న ఒక బ్రిటిష్ డకోటా విమానం కూలిపోగా ఇరువురు మరణించారు ఒక్కరు గాలి గుమ్మటం ద్వారా సురక్షితంగా బయట పడ్డారు.

నెహ్రూ విరమిస్తే

—:(o):—

తర్వాత ప్రధాని ఎవరనిగాక,భవిష్యత్కర్తవ్యం ఏమిటనేదే భారతీయులు లాలోచించాలి

సింగపూరులోని ప్రసిద్ధ పత్రిక వ్యాఖ్యానాలు

సింగపూరు, జనవరి 23

ప్రధాని పదవికి నెహ్రూ రాజీనామా ఇచ్చి వైదొలగితే, నెహ్రూ తరువాత ఎవరు అని కాకుండా,నెహ్రూ తరువాత ఏంచేయాలి అని "స్ట్రెయిట్సు టైమ్సు" అనే స్థానిక ఇంగ్లీషు పత్రిక నేడు వ్రాసింది. ఈ పత్రిక విశేష ప్రచారం గలది. బ్రిటిష్ వారు ఈ పత్రికాధిపతులు.

ఆ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది: "నెహ్రూ ఎంత ఎక్కువ కాలం పదవిలో ఉంటే పరిస్థితి అంత చికాకయిపోతుంది నెహ్రూ దేశాన్ని ప్రజాస్వామ్య మార్గంలో నడిపించటానికి ప్రయత్నించాడు ప్రభుత్వాధినేతగా రాజు లేకుండా నడవటానికి దేశాన్ని అయత్నం చేశాడు ఐనా, క్లిష్ట పరిస్థితి వచ్చేసరికి ఆయన సన్నిహితులంతా ఆయన లేకపోతే మొత్తం వ్యవస్థే కూలిపోతుందని భయపడుతున్నారు

రాజకీయరంగం అంత ప్రోత్సాహకరంగా లేదని వ్యాఖ్యానిస్తూ,ప్రధాని పదవినుంచి వైదొలగినంత మాత్రాన కాంగ్రెస్‌కు ఆయన సేవ లభించకుండాపోదు అని ఆపత్రిక వ్రాసింది.

రాబోయే ఎన్నికలలో నెహ్రూ కన్నా యువకులైనవారు ఓటర్లమీద కొంతమోసాన్ని ప్రయోగించి తమ పక్షం తిరిగి అధికారంలోకి వచ్చేందుకు కృషిచేయవచ్చు. కాని నెహ్రూ మరో ఆరు సంవత్సరాలు మరుకుగా పనిచేయలేకపోవచ్చు

నెహ్రూ రాజకీయ జీవితంనుంచి ఎలాగూ విరమించ దలచుకొన్నారు. కాబట్టి, ఇప్పుడే తన పదవికి రాజీనామా ఇచ్చి. తన తరువాత వచ్చేవారికి, ఎన్నికలకు తయారయేందుకు వ్యవధి ఇవ్వడం మంచిది" అన్నదా పత్రిక.

వైకౌంట్ విమానాల పునరుద్ధరణ

మద్రాసు, జనవరి 23

దక్షిణ భారతదేశంలో లోగడ ప్రయాణాలుచేసిన వైకౌంట్ విమానాల నన్నింటినీ ఇటీవల ఆపి, యీ వేళనుంచి పునరుద్ధరించినట్లు అధికార ప్రకటన వెలువడింది.

ఢిల్లీ, హైదరాబాదు, మద్రాసుల మధ్య, ఢిల్లీ-బొంబాయి-మద్రాసు-కొలంబోల మధ్య [illegible] మార్గంలోను యీ విమానాలు తిరుగుతున్నాయి.

రిపబ్లిక్ దినోత్సవంలో దీపాలంకరణకు ఇబ్బంది

బొంబాయి, జనవరి 23

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో భవనాల విద్యుదలంకరణలకు యీ సంవత్సరం చాలా ఇబ్బంది ఏర్పడిందని ఒక అభిజ్ఞుడు ప్రకటించాడు.

"లోవోల్టేజి" బల్బులు చాలినన్ని దొరకక పోవడమే దీనికి కారణమని అయన వివరించారు.

గత సంవత్సరం యీ నగరంలో 100 భవనాలను మరీ యెక్కువగా విద్యుద్దీపాలతో అలంకరించారని, యీ సంవత్సరం 80 భవనాల అలంకరణ మాత్రమే జరుగుతుందని యీయన వివరించారు.

సరిహద్దు వివాదాలు లేవనెత్తబోము

మద్రాసు ప్రభుత్వవిధానంపై మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం

మద్రాసు, జనవరి 23

కనీసం ప్రస్తుత తరంలోనైనా, ఇరుగుపొరుగు రాష్ట్రాలతో సరిహద్దు వివాదాలను మద్రాసు ప్రభుత్వం లేవనెత్తదలచుకోలేదని ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు శాసనసభలో అన్నారు. ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ మైసూరు సరిహద్దులలో నున్న తల్వాడి ఫిర్కాను ఆరాష్ట్రంతో కలపి వెయ్యవలసిందిగా ఒక మహజరు ప్రభుత్వాని కందిందని, కాని ఆ విషయంలో యేవిధమైన చర్య తీసుకొనవలసిన అవసరం లేదని ప్రభుత్వం భావిస్తున్నదని అయన అన్నారు.

శాంతికోసం జరిగిన సభలో అశాంతి

20 మందికి గాయాలు

న్యాసాలాండ్, జనవరి 23

శాంతి, ప్రశాంతత, కోసం ఏర్పాటయిన సభలో గందరగోళం జరిగి పోలీసులు బాష్పవాయు ప్రయోగించటం వల్ల 20 మంది ఆఫ్రికన్లకు గాయాలైనవి.

మరో 20 మందిని అరెస్టుచేశారు. 5 గురిని అస్పత్రిలో చేర్చారు.

మధిర తాలూకాలో పంచాయతీఎన్నికలు

మధిర తాలూకా కందుకూరు గ్రామ పంచాయతీబోర్డుకు యీ క్రింది కాంగ్రెసు అభ్యర్థులు పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికైనారు

బండి వెంకటరంగారెడ్డి కాకర పర్తి రామారావు. బండి రఘుపతిరెడ్డి కోటమర్తి అప్పయ్య. బండి గంగారెడ్డి. బండి రామకృష్ణారెడ్డి. జుబ్బురు నరప్ప, బూర్గు అప్పయ్య.

స్ఫోటకం నిరోధానికి టీకాల పథకం

న్యూఢిల్లీ, జనవరి 23

స్ఫోటకం నిరోధానికి టీకాలు వేసే పథకాలను వివిధ రాష్ట్రాలలోను అమలుపరుస్తున్నారు కేంద్రం అధ్వర్యానగల యీ శాఖ సిబ్బంది ఇప్పటికి 50 లక్షల మందికి టీకాలు వేశారు ఈ పథకాల త్రాంతాలలో గల మిగతావారి కందరికీ మార్చి 31 నాటికి టీకాలు వేసేపని పూర్తి అవుతుందని అధికారవార్త.

నిర్బంధోచిత విద్యావ్యాప్తికి ప్రజల సహకారం అవసరం

—:(o):—

అఖిలభారత విద్యాధికారుల సదస్సులో కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి ఉద్ఘాటన

"విద్యాశాఖ అధికారులు, నిర్వహణాధికారులుగా మాత్రమే ప్రవర్తించరాదు. వారు నాయకులుగా వ్యవహరించి, నిర్బంధ ప్రాథమిక విద్యావ్యాప్తికి వీలుగా మనజాతిలో శ్రద్ధాసక్తులను [illegible]" అని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి నేడిక్కడ ప్రబోధించారు.

మూడవప్రణాళికాకాలంలో నిర్బంధ ప్రాథమిక విద్యను అమలు పర్చడంలో యెదుర్కొన వలసిన సమస్యలనుచర్చించేందుకు,దేశంలోనివివిధ భాగాల నుండి వచ్చిన విద్యాధికారులు మూడు వారాల పాటు జరిపే సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ కేంద్ర విద్యా శాఖామంత్రి పై విధంగా అన్నారు.

"ఈ కార్యక్రమం సఫలవంతమయే వాతావరణాన్ని సృష్టించాల్సిన బాధ్యత విద్యా శాఖాధికారులది. అనేక ఇబ్బందులతో పని చేసే ఉపాధ్యాయుల యెడల మీరు సానుభూతితో వ్యవహరించా" లని అయన ఉద్బోధించారు.

ఉపాధ్యాయుల పరిస్థితిని మెరుగు పర్చటానికి సాధ్యమైన చర్యలన్నీ తమ శాఖ తీసుకుంటుందని అయన హామీ యిచ్చారు.

ఈ పథకం సఫలం అవటానికి శాసనాలు చేసినంత మాత్రాన లాభంలేదు. యీ సాహస యాత్రలో ప్రజలు కూడా భాగస్తులైతే తప్ప యీ పథకం సక్రమంగా కొనసాగ" దని అయన హెచ్చరించారు.

డాక్టర్ శ్రీ మాలి ఇంకా ఇలా అన్నారు :

"ఈ పథకాన్ని అమలుపరచడానికి అవసరమైన డబ్బును, వసతులను ప్రభుత్వం కల్పిస్తుంది, కాని ప్రజలు ఇది తమ లాభానికేనని గ్రహించి యీ విషయంలో తగిన శ్రద్ధాసక్తులను కనబర్చాలి. పురాతన భారతదేశంలో గురుకులాలనుప్రజలే నడిపేవారు. ఈ నిర్బంధ ప్రాథమిక విద్య నూటికి 80 వంతులకే వర్తించినప్పటికీ నిజమైన లక్ష్యం 6-11 ఏళ్ళ మధ్యవారికి నూటికి నూరువంతులు విద్య నేర్చుకొనేట్టు చేయడమేనని అయన వివరించారు.

"మద్రాసు ప్రభుత్వం మధ్యాహ్నపు భోజనాలు, బట్టలు మొదలైన సదుపాయాలను కలిగించినట్టు మిగిలిన రాష్ట్ర ప్రభుత్వాలు చేయడం అవసరం. కారణం విద్యావ్యాప్తికి అడ్డుతగిలే సమస్యలు ఇవే" అని అయన అన్నారు.

కేంద్ర విద్యాసంస్థ ప్రధానాధ్యాపకులు డాక్టర్ ఇ. ఎ. పైరిస్ మాట్లాడుతూ ఎక్కువమంది విద్యనేర్వడమే యీ పథకం లక్ష్యంకాదని, యెక్కువ మందికి సరైన విద్యను నేర్పాలని అన్నారు.

ఈ సదస్సులో పాల్గొనేవారి చర్చనీయాంశాలలో మూడవ ప్రణాళికాకాలంలో ప్రాథమిక విద్యాభివృద్ధి, బీద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను సరఫరా చెయ్యడం మొదలైనవి వున్నాయి.

కొండజాతుల సమస్యలు

—:(o):—

పరిష్కరిస్తామని శ్రీ పాయ్ హామీ

అదిలాబాద్, జనవరి 23

కాసల్‌పూర్‌లో జరిగిన కొండజాతుల దర్బారుకు చీఫ్ సెక్రటరీ శ్రీ యం. పి పాయ్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో పశువుల ప్రదర్శన కూడా జరిగింది.

శ్రీ పాయ్ స్థానిక ప్రాథమిక పాఠశాలను, చేతి పరిశ్రమల విభాగాన్ని సందర్శించారు. జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి కూడా వారితోబాటు వెళ్ళారు.

కొండజాతుల సభలో శాసనసభ్యుడు శ్రీ కాసీరాం సన్మాన పత్రాన్ని చదివారు.

కాసల్‌పూర్ తిరునాళ్లిఅనేకమందిని ఆకర్షించిందనీ, ఇది ముఖ్యమైన తిరునాళ్లఅనీ, 10 వేలమంది కొండజాతులవారు ఈ యాత్రకు వచ్చారనీ, శ్రీ కాసీరాం తన సన్మాన పత్రంలో ప్రస్తావించారు. కొండజాతుల సమస్యలను గురించి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారు కోరారు.

ఉట్నూరు తాలూకాలోని బహుళార్థ సాధక ప్రాజెక్టు సాధించిన అభివృద్ధిని గురించీ కలెక్టరు నివేదించారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ నరసారెడ్డి, పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. అశన్న, తదితరులు కొండజాతులవారి బాధ్యతలను గురించీ, ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవలసిన అవసరాన్ని గురించీ ప్రసంగించారు.

ఒక గోష్ఠికూడా యీ సందర్భంలో ఏర్పాటు చేశారు. కొండజాతుల సమస్యలను ప్రభుత్వం శ్రద్ధతో పరిశీలిస్తుందనీ, శ్రీ పాయ్ హామీ ఇచ్చారు. జిల్లా అధికారుల సేవానిరతిని ప్రశంసించారు.

తరువాత సాంస్కృతిక కార్యక్రమం జరిగింది.

అంధ్రసహకార, దేవాదాయశాఖల మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి యీ నెల 18 వ తేదీన ఏలూరులోని సహకారసంస్థల నన్నింటినీ సందర్శించారు.

క్షామ ప్రాంతాల్లో శిస్తుమాఫీ

(1వ పేజీ తరువాయి)

వలసిన తక్కావీ ఋణాల కిస్తుల వసూళ్ళను నలగొండ జిల్లా అంతటా నిలుపుదల చేశారు.

1957, ఆంధ్ర ప్రదేశ్ వాణిజ్య పంటల మదింపు చటం క్రింద 1370 ఫసలీలో వసూలు కావలసిన ప్రత్యేక మదింపు రేట్ల వసూళ్ళను హైదరాబాదు, వరంగలు జిల్లాలో వేరుశనగ, పత్తి మినహా తదితర వ్యాపార పంటలన్నిటి విషయాలలోనూ 1371 ఫసలీకి వాయిదా వేశారు. ఈ జిల్లాలో 1370 ఫసలీ ఖరీఫు కిస్తువసూళ్ళను కూడా నిలుపుదల చేశారు.

1370 నుండి మూడు ఫసలీ సంవత్సరాల వరకు వేరుశనగ, పత్తి పంటలమీద ప్రత్యేకమదింపు రేట్ల వసూళ్ళను వాయిదా వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే ఉత్తరువు చేసింది.

తెలుగు కన్నడలకు ఏకలిపి

ఉభయరాష్ట్రాల మైత్రిని బలపరుస్తుందని శ్రీ హెడే

తిరుపతి, జనవరి 23

మైసూరు ఆరోగ్య శాఖామాత్యులు శ్రీ కె కె హెగ్డేకు గత 19 వ తేదిన తిరుపతిలో పౌరసన్మానం జరిగింది

ఈ సందర్భంలో శ్రీ హెగ్డే ప్రసంగిస్తూ "తెలుగు, కన్నడ భాషలకు ఒకే లిపిని వాడడంవల్ల ఉభయ రాష్ట్రాల మధ్య నేడు గల మైత్రి మరింత దృఢం కాగల" దని ఉద్ఘాటించారు.

సామ్రాజ్యవాదులకు దెబ్బ

—:(o):—

కమ్యూనిస్టు పార్టీ శిఖరాగ్ర సమావేశంపై రష్యా బాష్యకారుడు సుస్లావ్ వ్యాఖ్య

మాస్కో, జనవరి 23

నవంబరులో జరిగిన 81 కమ్యూనిస్టు పార్టీల సమావేశం సామ్రాజ్యవాదాన్ని బలమైన దెబ్బ కొట్టిందని సోవియట్ కమ్యూనిస్టు సిద్ధాంత వ్యాఖ్యాత శ్రీ మైకెల్ సుస్లావ్ నేడిక్కడ ప్రచురించిన ఒక నివేదికలో పేర్కొన్నారు.

మన ప్రతిపక్షులకు ఆగ్రహం కలిగింది. భవిష్యత్తంతా కమ్యూనిజానిదేనని పూర్వంకన్నా ఇప్పుడు మరింత స్పష్టంగా ఉన్నది

ఈ నివేదికను సోవియట్ కమ్యూనిస్టు పార్టీ సమావేశానికి సమర్పించాడు సుస్లావ్ పార్టీ కార్యదర్శి

ఈ శిఖరాగ్ర సమావేశం సోవియట్ - చైనా కమ్యూనిస్టు పక్షాల మధ్య మిత్రత్వాన్ని ఇదివరకన్నా పటుతరం చేసిందనీ, నేటి మన ప్రపంచంలో మానవజాతి అభివృద్ధిలో సోషలిస్టు విధానం ప్రముఖ పాత్ర వహిస్తున్నదనీ అన్నారు.

1957-1959 మధ్య సోవియట్ ఉత్పత్తి 37.1 శాతం అభివృద్ధి అయితే, పెట్టుబడి దారీ దేశాల ఉత్పత్తి 7.4 శాతం మాత్రమే అధికమయిందనీ అన్నారు.

ఇదే సంవత్సరాలలో రష్యా పారిశ్రామికోత్పత్తి 23 శాతం అభివృద్ధి అయితే అమెరికా ఉత్పత్తి 4.6 శాతం మాత్రమే అభివృద్ధి అయిందన్నారు.

మరో యుద్ధం రాకుండా నివారించేందుకు, సామ్రాజ్యవాదుల దురాక్రమణ ప్రయత్నాలను అరికట్టవలసిన సమయం ఆసన్నమైందని శ్రీ సుస్లావ్ అన్నారు.

శాంతియుత సహజీవనం ఒక్కటే అంతర్జాతీయ సంబంధాలను మెరుగుపరచేందుకు తగిన సూత్రమన్నారు

సంపూర్ణ నిరాయుధీకరణ ద్వారానే సహజీవన సూత్రం బలపడగలదన్నారు.

బ్రిటిష్ రాణికి ప్రత్యేక మర్యాదలు

సౌరాష్ట్ర తీరంనుంచి ఢిల్లీకి రవాణా

న్యూఢిల్లీ, జనవరి 23

సౌరాష్ట్రలోని వెరవాల్ తీరంలో లభించే ఉత్తమతరగతి చేపలను - బ్రిటిష్‌రాణి, ఆమెబృందం విందుల కోసం ప్రత్యేకంగా - శీతలీకరణపు టేర్పాట్లుగల రైలుపెట్టెలలో ఢిల్లీకి రవాణాచేశారు. యీ చేపలు ప్రపంచంలో రుచికి పేరెన్నికగన్న తరగతివని తెలుస్తున్నది. మొదటిదఫాగా మొన్నను 14 టన్నుల చేపలు అహ్మదాబాదునుంచి ఇక్కడికి చేరాయి.

భారతరైల్వేలలో చేపలరవాణాకుగాను అమెరికా అయిదు శీతలీకరణపు రైలుపెట్టెలను పంప అంగీకరించింది. ఆ దేశం సరఫరా చేసిన మొదటి పెట్టె భారతదేశానికి వచ్చిందికూడా, ఒక పెట్టె ఖరీదు రు: 175 వేలు అహమ్మదాబాదు నుంచి వెరవాల్ తీరపు చేపలను ఢిల్లీకి పంపడంకూడా ఇదే మొదటి.

రాణివెంట భారత సందర్శనానికి సదుపాయాలు

భారతదేశంలో బ్రిటిష్ రాణి ప్రయాణం చేస్తున్న మార్గాలలోనే ప్రయాణం -చేసే బ్రిటిష్‌యాత్రికులకు భారతదేశపు "యాత్రా కార్యాలయం" వారు అప్పమీద యాత్రలు చేసే సౌకర్యాన్ని కల్పిస్తామని నిన్న రాత్రి ప్రకటించారు

ఇలా యాత్ర చేయదలచినవారు ముందుగా 50 పౌనులు చెల్లించాలి. మిగతా ఖర్చులు, టిక్కెట్టు ఖరీదులు వారానికి 10 పౌనుల చొప్పున చెల్లించవలసివుంటుంది. అయితే - వీరు భారతదేశంలో మూడు వారాలు మాత్రమే పర్యటించాలి.

బొంబాయి, బెంగుళూరు, బృందావనం, బెనారస్‌ల సందర్శనం, గంగానదిపై నౌకా విహారం, సమశీతలీకరణవసతులుగల మొదటి తరగతి హోటళ్ళలో వసతి సౌకర్యాలుండే ఈయాత్ర మొత్తానికి దాదాపు 500 పౌనులు ఖర్చవుతుందని అంచనా.

"రాణి ననుసరించండనే ఈ యాత్ర ఏ వ్యక్తియైనా జీవితమంతా మరభిళంగా చెప్పుకోగల మహత్తర యాత్రయని "డెయిలీస్కెచ్" అభివర్ణించింది.

ప్రాచ్యదేశాలలో రాణి యాత్రా చిహ్నంగా ఈ పత్రిక ఒక పోటీ నడుపుతున్నది. గెలిచిన వారికి "భారత గుప్త సంపదాపీటిక" ను బహూకరిస్తుంది ఈపేటికలో అందం అపురూపం, వైచిత్రిగల ప్రాచ్య దేశాల వస్తువులుంటాయని ప్రకటించారు.

ఆకాశవాణి

జనవరి 25, బుధవారం

హైదరాబాదు ఎ.

6-30 సుప్రభాతం; 6-40 భక్తరంజని, 7-15 వి. యస్. అనంతరావు: వీణ: 7-45 సంగీత శిక్షణ 8-30 హిందూస్తానీ. [illegible] 8-45 ప్రసారసమాప్తి 12.[illegible] కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి) 1-00 మహిళా సమాజం (విజయవాడ నుండి) 1-30. వసుమతిదంతాలే; 2-20 పాఠశాలలకు (ఉరుదు) 2-50 వాతావరణ సూచన సమాప్తి 3-45 ఉన్నతపాఠశాలలకు (తెలుగు) 4-15 ప్రసారసమాప్తి.

6.00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 వివిధకార్యక్రమాలు (ఉరుదు) 7-15 హిందీలో వర్షావేదిక. 7-30 వార్తావాహిని (తెలుగు) 7-40 విరామసంగీతం 7-45 ఇంగ్లీషులో ప్రసంగం. 8-00 విజయవాడ వలె: 8-30 ఢిల్లీ నుండిరిలే 9-30 ఢిల్లీ నుండిరిలే 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాదు బి.

6-30 హైదరాబాదు ఎ. వలె; 8-45 ప్రసారసమాప్తి 12.30 హైదరాబాదు ఎ. వలె; 2-10, వసుమతిదంతాలే: 2-20 వి. యస్. అనంతరావు; వీణ, 2-50: వాతావరణ సూచన, సమాప్తి. 3-45 హైదరాబాదు ఎ వలె: 4-15 సమాప్తి. 6-00 హైదరాబాదు ఎ వలె: 6-15 గ్రామస్తుల కార్యక్రమం; 7-15 గ్రామస్తులకు 7.30 హైదరాబాదు ఎ వలె; 9-15 సంగీత రూపకాలనుండి పాటలు; 9-30 హైదరాబాదు ఎ. వలె; 12-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ-

6-సుభోదయం 6-40 భక్తరంజని (హైదరాబాదునుండి) 7-15 హైద్రాబాదు ఎ వలె. 7.45 సంగీత శిక్షణ; 8-30 ప్రసారసమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమం 1.00 మహిళాసమాజం (హైదరాబాదు నుండి) 1-30 [illegible] రావు: వీణ. 2.00 వాతావరణ సూచన. ప్రసారం సమాప్తి.

3-30 లలితసంగీతం; 3-15 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదునుండి) 4.15 వాతావరణ సూచన ప్రసారసమాప్తి

6.00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6.15 గ్రామస్తుల కార్యక్రమం 7.15 గ్రామస్తులకార్యక్రమం 7-30 వార్తావాహిని; తాతాలుసవ కుమారి; లలిత సంగీతం; 8.00 వసమయూర్ నాటక రచన: విజయమూరి శివరామారావు; 8-30 ఢిల్లీనుండ రిలే; 9-15 తాతాలుసవ కుమారి: సంగీతం; 9.40 జాతీయ చర్చాకార్యక్రమము, 11 00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రతి రాష్ట్రానికీ, నిపుణుల ప్రత్యేక సలహా సంఘం

—:(o):—

ప్రణాళికా పథకాల అమలుకు అవసరమని ప్రొఫెసర్ వకీల్ సూచన

హైదరాబాదు, జనవరి 23

ప్రణాళికా పథకాలను అమలు పరచడంలో ప్రభుత్వానికి సలహా లొసంగడానికి రాష్ట్ర సాయిలో ప్రముఖ ఆర్థికశాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, సాంఘిక శాస్త్రవేత్తలతో కూడిన సలహా సంఘాలను నియమించాలని, ఐక్యరాజ్య సమితి వైజ్ఞానిక సంఘం పరిశోధనా సంస మాజీ డైరెక్టరు, బొంబాయి విశ్వకళాపరిషత్తు ఆర్థిక సాంఘికశాస్త్ర పాఠశాల డైరెక్టరు ప్రొఫెసరు సి. ఎన్. వకీల్ నేడు సూచించారు.

యీ వేళ జూబిలీ హాలులో నర్మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్మారకోపన్యాస పరంపరలతో తొలి ఉపన్యాసంచేస్తూ శ్రీ వకీల్ "ఆర్థిక ప్రగతి దశలు భారతదేశం" అనే విషయంపై ప్రసంగించారు. యీ ఉపన్యాస పరంపరలకు మైసూరు ప్రభుత్వం ధనసహాయం చేస్తున్నది.

విదేశాలనుండి ఉత్పాదకవస్తువుల దిగుమతిని తగ్గించడానికి, ప్రజలూ ప్రభుత్వం పరస్పరం సహకరించుకుని లభ్యమయ్యే ముడి సరుకులను సంపూర్ణంగా వినియోగించుకో వలసిన అవసరం ఆర్థిక ప్రగతి కార్యక్రమంలో ప్రధాన అంశమని ఆయన అన్నారు.

ఈ సమావేశానికి ప్రజారోగ్య శాఖ కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్త అధ్యక్షత వహించారు.

ప్రస్తుతం మనదేశం అనుసరిస్తున్న ప్రణాళికా రచనాపద్ధతిలో ప్రణాళికల సర్వసాధారణత్వం వల్ల నైతేనేమి దేశపు వైశాలంధృష్ట్యా నైతేనేమి, ప్రతిరాష్ట్రం యొక్క ప్రత్యేకావసరాలను దృష్టిలో ఉంచుకోవడం భారత ప్రభుత్వానికి సాధ్యం కాదని, కనుక ప్రతి రాష్ట్రంలోనూ నిపుణుల సలహాసంఘం ఏర్పడి ప్రణాళికా పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలు ఇస్తూ ఉండవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని శ్రీ వకీల్ తెలిపారు.

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్సు హైదరాబాదుశాఖ డైరెక్టరు శ్రీ ఎస్.వి అయ్యర్ కృతజ్ఞతలు తెలిపారు.

పబ్లిక్ వర్క్స్ మంత్రి భారత పర్యటన

హైదరాబాద్, జనవరి 23

పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు 29 న మద్రాసు మీదుగా కాళహస్తికారులో వెళ్ళి, తిరుమలై, తిరుపతి, కార్వేటినగర్, చిత్తూరు, కోడూరు, రాజంపేట, కడప, పులివెందుల, హిందుపూరు, బెంగుళూరు మొదలైన నగరాలలో పర్యటించి అక్కడనుంచి విమానంలో ఫిబ్రవరి 2 న రాజధాని చేరతారు

సప్తమ భారతీయ రైతుమహాసభ

వెళ్ళేవారికి సౌకర్యాలు

హైదరాబాదు. జనవరి 23

సప్తమ భారతీయ రైతుమహిళాసభ కలకత్తాలో ఫిబ్రవరి 15 నుండి 18 వరకు జరుగుతుంది భారత్ కృషిక్ సమాజ్ యేర్పాటుచే మొదటి జాతీయ వ్యవసాయ ప్రదర్శనం సందర్భంలో ప్రతినిధులు చూడ్డానికి వీలుగా పై మహాసభను ఏర్పాటు చేసారు.

ఎలిజబెత్‌రాణి ఫిబ్రవరి 18 ఉదయం యీ ప్రదర్శనాన్ని సందర్శిస్తారు.

ఈ మహాసభకు ప్రదర్శనానికి హాజరుకాగోరే సభ్యులు రైలులో రాకపోకలకు అయ్యే చార్జిలో సగం మాత్రమే వసూలుచేసే వీలుకల్పించే పత్రాలను ఆంధ్రప్రదేశ్ కృషిక్ సమాజ్ కార్యాలయంనుండి పొందవచ్చును.

ఫాస్టర్‌నాక్ మితుకి విదేశాల సహాయం

లండను, జనవరి 22

బోరిస్ పాస్టర్‌నాక్ సన్నిహిత మిత్రుడు ఓల్గా ఇవిన్‌స్కియా దేశవ్యతిరేక నేరంక్రింద 8 సంవత్సరాల జైలుశిక్ష అనుభవిస్తున్నట్టు, ఆ సమయంలో ఆయనకు ఇతరదేశాలనుండి ధన సహాయానికి రష్యన్ ప్రభుత్వం అనుమతించినట్టు గతరాత్రి మాస్కో రేడియో తెలియజేసింది

శ్రీ ఇవిన్‌స్కియా సాహిత్య అనువాదకుడు ఈయన కిప్పటికి విదేశాలనుంచి 8 లక్షల రూబుల్స్ సహాయం అందింది

Printed by K. R. Pattabhiram, B.A at the "Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad and published by K. R. Nandagopal, I.M.E.E. for the Proprietors "Andhra Bhoomi" Editor: P. Nageshwara Rao.

పారిశ్రామిక వివాదాలు

ఆంధ్రచేనేత సహకారసంఘం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 23

ఆంధ్ర చేనేత సహకార సంఘం యాజమాన్యవర్గానికి దాని ఉద్యోగులకూ మధ్య ఏర్పడ్డ వివాదాన్ని పరిష్కారంకోసం రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక న్యాయస్థానానికి సమర్పించింది. యీ వివాదం విజయవాడ కార్మిక పరిష్కారోద్యోగి వద్ద గత మూడు సంవత్సరాలు మురగబడి వున్నది.

పారిశ్రామిక న్యాయస్థానం విచారించవలసిన సమస్యలు:

1 వుద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ రత్నాకరరావును విజయవాడ నుండి గుంతకల్లుకు మార్చడం ట్రేడు యూనియను చర్యలను భంగపరచడం క్రిందికి వస్తుందా రాదా?

2. ప్రావిడెంటు నిధి ధర్మకర్తల సంఘంలో కార్మికులకు తగు ప్రాతినిధ్యం ఇవ్వాలని, లెక్కలు తుది పరిష్కారం అయ్యేవరకు వడ్డీ చెల్లించాలని, కార్మికుల సామూహిక సంక్షేమానికి మురిగిపోయిన ప్రావిడెంటు ఫండు నిధిని వినియోగించాలని, యజమానుల భాగాన్ని ప్రావిడెంటు నిధిలో చేర్చడానికి కేంద్ర ప్రావిడెంటు నిధి పథకాన్ని అనువర్తించాలని, కార్మికులు కోరుతున్న కోరికలు యెంతవరకు న్యాయనమ్మతాలు?

3. క్రమశిక్షణా విచారణలతో వుద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొనడానికి, సస్పెన్షను కాలపరిమితిని నిర్ణయించడానికి, సస్పెన్షను కాలంలో చెల్లించవలసిన కనీసభత్యం మొదలైన వాటిని నిర్ణయించడానికి సక్రమ విధానాన్ని నిర్ణయించడం.

4. సెలవులు, 5. గ్రాట్యుయిటి, 6. ప్రయాణ భత్యాలను, దినభత్యాలను పాతవాటినే అమలు చెయ్యడం, 7. గుమస్తాలవద్ద సెక్యూరిటి డిపాజిట్ల వసూలు, 8. బంట్రోతులందరికీ యూనిఫారాలను సరఫరా చేసి నెలకు రు 2/- లు చాకలి భత్యం ఇవ్వడం, 9 ఉత్పత్తి ధరకు చేనేత వస్త్రాలను ఉద్యోగుసరఫరా చేయడం

నిజాం చక్కెర ఫ్యాక్టరీ

నిజాం చక్కెర ఫ్యాక్టరీ ఉద్యోగులకూ, యజమానులకూ శ్రీ అబ్దుల్ నబీ అనే బంట్రోతును ఉద్యోగం నుండి తొలగించిన విషయమై ఏర్పడ్డ కార్మిక వివాదాన్ని హైదరాబాదు కార్మిక న్యాయస్థానికి నివేదించారు.

నగరంలో నిరుద్యోగులు

వివరాలు తయారుచేయమని మంత్రి సలహా

జిల్లాకాంగ్రెసు కార్యాలయంలో నేడు లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అన్నం విశ్వనాథరావు అధ్యక్షత వహించారు. నగరంలోని నిరుద్యోగుల లెక్కలను తయారుచేయమని కాంగ్రెస్ కార్యకర్తలకు మంత్రి సలహా యిచ్చారు. జిల్లా కాంగ్రెస్ ద్వారా, నిరుద్యోగ సమస్యాపరిష్కారానికి మార్గాలుసూచిస్తే, ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుందన్నారు.

రిపబ్లిక్ దినోత్సవంనాడు నగరంలో కార్యక్రమాలు

హైదరాబాదు, జనవరి 23

జనవరి 26, రిపబ్లిక్ దినోత్సవం నాడు "అల్లూరి సీతారామరాజు చరిత్ర" అనే గ్రంథాన్ని బర్కట్‌పురాలోని ఆంధ్ర యువతీమండలి హాల్లో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఆవిష్కరిస్తారు. విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు సభకు అధ్యక్షత వహిస్తారు.

జిల్లాకాంగ్రెసు భవనంపై జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అన్నం విశ్వనాథరావు ఉదయం 10 గంటలకు జాతీయపతాకాన్ని ఎగురవేస్తారు.

డాక్టర్ శ్రీదేవి గోష్ఠి

ఆకాశవాణి కార్యక్రమంలో

హైదరాబాద్, జనవరి 23

హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంనుంచీ, ప్రణాళికావారం కార్యక్రమంలో భాగంగా, 24సాయంకాలం 7-45 గంటలకు మహిళాకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీ దేవి నిర్వహించిన గోష్ఠిని ప్రసారంచేస్తారు. మహిళాకళాశాలలో ఇంతకుపూర్వమే యీగోష్ఠిని రికార్డు చేశారు.

* * *

పద్మిని, రాగిణిల నృత్య ప్రదర్శనం

హైదరాబాద్, జనవరి 23

పురజనుల కోర్కెపై ఎగ్జిబిషన్ నిర్వాహకులు 24 తేదీ సాయంత్రం 7 గంటలకు పద్మిని, రాగిణీలనృత్య ప్రదర్శనను మరోసారి యేర్పాటు చేశారు. యీ కార్యక్రమంలో కొత్త రకపు ప్రదర్శనలిస్తారు.

* * *

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలో జరిగే కోళ్లపెంపకం పోటీలకు అధ్యక్షత వహించి, నెగ్గిన వారికి బహుమతులివ్వడానికి కేంద్ర వ్యవసాయ ఉపమంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప అంగీకరించారు. జనవరి 24 న సాయంత్రం 6 గంటలకు పారిశ్రామిక ప్రదర్శన పాదిలియన్‌లో యీ బహుమతిప్రదానోత్సవం జరుగుతుంది.

భారత జనసంఖ్యలో మహిళల తగ్గుదల

—:(o):—

జనాభా లోగడకంటె 20 శాతం పెంపు: జనాభా లెక్కల అధికారి శ్రీ మిత్రా ప్రకటన

కలకత్తా, జనవరి 23

"భారతదేశంలో లోగడజనాభా లెక్కలలోకంటె ఇప్పుడు జనసంఖ్య 20 శాతం పెరిగినట్లు, పురుషుల కంటె స్త్రీల సంఖ్య క్రమంగా తగ్గిపోతున్నట్లు దృఢమైన సూచనలు కనిపిస్తున్నాయని" జనాభా లెక్కల అధికారి శ్రీ అశోక్ మిత్రా నేడిక్కడ వెల్లడించారు.

గృహాలవరుస సంఖ్యలు. చిత్తు అంచనాల ద్వారా, అక్కడ జరిపిన నమూనా గణాంకసేకరణవల్ల దృఢంగా కన్పిస్తున్న సూచనలను శ్రీ మిత్రా నేడిక్కడ వెలికరులకు చెప్పారు.

నమూనా పరిశీలనల ప్రకారం బీహారులో జనసంఖ్య పెరుగుదల శాతం ఎక్కువగాను, మద్రాసులో అతితక్కువగాను వుంది. మగవారి జనాభా పెరుగుతూంటే, స్త్రీల సంఖ్య తగ్గుతున్నది. ముఖ్యంగా కలకత్తా నగరంలో వేయి మంది పురుషులకు, 700 మంది స్త్రీలు మాత్రమే వున్నట్లు తేలుతున్నది.

దాంపత్య కుటుంబ జీవితాలు ప్రశాంతంగా జరుగనప్పుడు ఇలాంటి వైచిత్రం ఏర్పడుతుందనుకుంటాను. ఈ సమస్యను శాంఖిక శాస్త్రవేత్తలు గాఢంగా పరిశీలించాలనిశ్రీమిత్రాఅన్నారు.

బీహారులో 22.4 శాతం జనాభా పెరిగిఉంటుంది. దేశంమొత్తంమీద ఈ పెంపుదల 18 నుంచి 20 శాతం వరకు వుండవచ్చు.

గ్రామాల పరిస్థితులు

భారతదేశ చరిత్రలోమొట్టమొదటి సారిగా 500 గ్రామాలలో కూలంకష పరిశీలన, సర్వవిషయక గణాంక సేకరణ జరుగుతుందని శ్రీ మిత్రా ప్రకటించారు.

ఇండియాకు గోధుమ తెచ్చే నౌకకు ప్రమాదం

పరిశీలనకై అధికారినియోగం

న్యూఢిల్లీ, జనవరి 23

అమెరికా నుంచి ఇండియాకు గోధుమను తీసుకునివచ్చే ఒక ఓడకు ప్రమాదం సంభవించిందన్న వార్త దృవపడినందున నష్టాన్ని అంచనా వెయ్యటానికై ఒక అధికారిని పంపాలని భారత ప్రభుత్వం నిర్ణయించినది. 10 వేల టన్నుల గోధుమను తీసుకుని వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది.

క్రీడాభూమి

స్టేడియం నిర్మాణానికి పది లక్షల రాఫిల్

—:(o):—

క్రికెట్ సంఘాధ్యక్షుని ప్రకటన

హైదరాబాదు, జనవరి 23

ఫతేమైదానంలో నిర్మిస్తున్న స్టేడియంకోసం హైదరాబాదు క్రికెట్ సంఘంవారు పదిలక్షల రూపాయల రాఫిల్‌ను జరుప నిశ్చయించారు.

ఈ సంఘం అధ్యక్షులు శ్రీ ఎన్. గురుస్వామి ఈ విషయాన్ని ఈవేళ పత్రికా ప్రతినిధులకు తెలుపుతూ ఈ స్టేడియంను ప్రధానంగా క్రికెట్ కోసమే వినియోగిస్తారనీ, అయితే రాష్ట్రక్రీడాపోటీలు, తదితర ఆటల పోటీలను కూడా ఇందులో జరుపవచ్చు. తదితర ఆటల పోటీలను జరపటానికి గోషామహల్ స్టేడియం ఇదివరకే ఉన్నదనీ చెప్పారు.

యీ స్టేడియం నిర్మాణానికి మొత్తం 27 లక్షలు వ్యయం అవుతుందనీ, 40,000ల మంది ప్రేక్షకులకు ఇందులో సౌకర్యం ఉంటుందనీ ఆయన అన్నారు.

యీసంవత్సరం రాష్ట్రప్రభుత్వం విరాళంగా ఇచ్చిన రు. 5 లక్షలు పూర్తిగా కర్చయిందని, మరో రు. 2 లక్షలు కావలసి ఉంటుందని శ్రీగురుస్వామి అన్నారు. వచ్చే సంవత్సరానికి రు. 5 లక్షలు ప్రభుత్వంకేటాయిస్తుందని ఆశిస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు. యీ నిర్మాణం రెండు సంవత్సరాలలో ముగుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

కేంద్రప్రభుత్వం చిన్నచిన్న క్రీడాస్థలాలకేగాని, పెద్ద స్టేడియాల నిర్మాణాలను సహకరించడం మానేసిందని ఆయన తెలిపారు.

ఈ స్టేడియంను క్లబ్బు మాదిరిగా నిర్మించి క్రీడాకారులకు అన్ని సదుపాయాలనూ అక్కడ సహకరిస్తారని కూడా ఆయన అన్నారు.

ఈ నిర్మాణాన్ని నిర్వహిస్తున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ వీరనాథ్ రాయ్, దీని నిర్మాణ విషయాలను వివరిస్తూ ఇందులో విశ్రాంతి గదులు ఉద్యానవనాలుస్నానాలగ[illegible] లైనవికూడా అమరుస్తారని అన్నారని, పంటగదులు, భోజనాల గదులు కూడా ఉంటాయన్నారు. క్రీడాకారులకు నివాస సౌకర్యాలు కల్గించడానికి ప్రతి అంతస్తులో 14 చొప్పున మొత్తం 28 పడకలు ఏర్పాటు చేస్తామని కూడా ఇంజనీయరు తెలిపారు.

* * *

క్రికెట్ పోటీలు

హైదరాబాదును కేంద్రంగా చేయాలని సూచన

హైదరాబాద్, జనవరి 23

హైదరాబాదులో క్రికెట్ ఆటల పోటీలు ఏర్పాటుచేయవలసిన అవశ్యకతను గురించి, హైదరాబాద్ క్రికెట్ సంఘ కార్యదర్శి, సుప్రసిద్ధ క్రికెట్ ఆటగాడు అయిన శ్రీ గులాం అహ్మద్, ఢిల్లీలో కేంద్ర క్రికెట్ సంస్థ సమావేశం జరిగినప్పుడు, నొక్కి వక్కాణించారు.

ఈ క్రికెట్ పోటీలకు మద్రాసు, బొంబాయి, కలకత్తాలు శాశ్వత కేంద్రాలుగా ఉండాలని కేంద్ర క్రికెట్ బోర్డు భావించినట్లు తెలుస్తున్నది. మిగిలిన నగరాలలో వంతుల వారీ పద్ధతిలో యీ ఆటలు ఏర్పాటు చేస్తే, అన్ని నగరాలకు అవకాశం లభిస్తుందని వీరు అభిప్రాయపడ్డారు. ఢిల్లీ రాజధాని నగరం కావటాన, దానిని పదిలేయటానికి వీలులేదు. దక్షిణాదిన, యీ పోటీలు నిర్వహించటానికి హైదరాబాదే తగిన నగరం.

రెండు మూడు సంవత్సరాల కొకసారైనా ఇక్కడ యీ పోటీలు నిర్వహించాలి.

భారత దేశాన్ని సందర్శించే జట్టులన్నిటికీ కాన్పూరు ఒక కేంద్రంగా ఇదివరలో ఉన్నా, ఇక్కడి ప్రేక్షకుల ప్రవర్తనసరిగాలేదు. ఆటగాళ్లను కొట్టడం, స్టేడియం ఆస్తికి నష్టం కలిగించటం మొదలైన చర్యలు ఇదివరలో జరిగాయి.

హైదరాబాదుకు సంబంధించినంతవరకు, ప్రేక్షకుల నుంచి విస్తారంగా డబ్బు వసూలవుతుందనే ఆశలేదు. కాని ప్రస్తుతం ఫతేమైదానంలో జరుగుతున్న ఆటలనుతిలకించేందు కుహాజరవుతున్న ప్రేక్షకులనుబట్టిచూస్తే పై భావం తప్పని తేలుతున్నది. సగటున రోజుకు 30 వేల మంది ప్రేక్షకులు యీ ఆటలకు హాజరయినట్లు తేలుతున్నది.

హైదరాబాదును యీ పోటీలకు ఒక కేంద్రంగా ఏర్పాటు చేయాలనే విషయాన్ని గురించి కేంద్ర సంస్థలో మరోసారి పరిశీలిస్తారు.

హైదరాబాద్ క్రికెట్ ఆట "డ్రా"

హైదరాబాదు, జనవరి 23

మూడురోజులనుండి పాకిస్తాన్, దక్షిణమండలం జట్టులమధ్య జరుగుతున్న క్రికెట్ పోటీ నేడిక్కడ 'డ్రా'గా ముగిసింది. ఈవేళ ఆట తిరిగి కొనసాగించిన పాకిస్తాన్ జట్టు 5 వికెట్లు నష్టానికి 194 పరుగులుచేసి డిక్లేర్ చేసింది ఆ తరువాత దక్షిణ మండలం జట్టు బ్యాటింగ్ ప్రారంభించి నేడు ఆట ఆపుచేసే సమయానికి నాలుగు వికెట్లు నష్టానికి 94 పరుగులు చేసింది.

స్కోరు వివరాలు :-

పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్స్– 258

రెండవ ఇన్నింగ్స్,

5 వికెట్ల నష్టానికి– 194

దక్షిణమండలం

మొదటి ఇన్నింగ్స్– 184

రెండవఇన్నింగ్స్,

నాలుగు వికెట్ల నష్టానికి– 91

* * *

దక్షిణ మండలం ఫుట్‌బాల్ పోటీలు

మద్రాసుపై ఆంధ్ర గెలుపు

బెంగుళూరు, జనవరి 23

ఇక్కడ జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ పోటీలలో మద్రాసు జట్టును ఆంధ్ర జట్టు 1-00 గోలుతో ఓడించినది. రేపటిరోజు పోటీ ఆంధ్ర మైసూరు జట్టుల మధ్య జరుగుతుంది.

ఆంధ్ర చేనేత సహకార సంఘం ఉద్యోగి తొలగింపు రద్దు

శ్రీ శర్మ రిట్టు దరఖాస్తుపై హైకోర్టు తీర్పు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 24

తనను ఉద్యోగంలోంచి తొలగించడానికి ఆంధ్ర చేనేత సహకార సంఘానికి అనుమతిస్తూ హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక న్యాయస్థానంవారు చేసిన ఉత్తరువును రద్దు చేయడానికి సెర్షరీ రిట్టును జారీచేయవలసిందిగా శ్రీ కె. ఎల్. ఎన్. శర్మ పెట్టుకున్న రిట్టు దరఖాస్తును ఆంధ్రప్రదేశ్ హైకోర్టున్యాయమూర్తి శ్రీ ఎం. శేషాచలపతి నేడు ఆమోదించారు,

గత పదిన్నర సంవత్సరాలనుండి శ్రీ శర్మ ఆంధ్ర చేనేత సహకార సంఘంలో ఉద్యోగం చేస్తున్నారు 1958 నుండి యీ సంఘం ఉద్యోగుల సంఘానికి ప్రధాన కార్యదర్శిగా ఉంటున్నారు. ఉద్యోగులకూ సంఘం నిర్వాహకులకూ మధ్య కొన్ని వివాదాలేర్పడ్డాయి. వేతనాల స్కేళ్ళు, బోనసు, అమ్మకం కమిషను మొదలైన కొన్ని వివాదాలు పారిశ్రామిక న్యాయస్థానం విచారణలో ఉన్నాయి. 1960జులైలో పారిశ్రామికన్యాయస్థానంవారు ఉద్యోగులకు తాత్కాలిక సహాయం క్రింద రు 60,000 లు చెల్లించాలని తీర్పు చెప్పారు. గత జులై 30 న ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఉంటున్న దరఖాస్తుదారును తొలగిస్తూ సహకార సంఘం నిర్వాహక సమితివారు ఉత్తరువును ఆమోదించారు. పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం ముందుగానే పారిశ్రామిక న్యాయస్థానం వ్రాత పూర్వక అనుమతి పొందితే తప్ప ఉద్యోగంలో నుంచి దరఖాస్తుదారును తొలగించరాదు. అయితే ఈ సంఘంవారు సెప్టెంబరు 8 న పారిశ్రామిక న్యాయస్థానం వారి వద్దకు వెళ్ళి తాము మంజూరు చేసిన తొలగింపు ఉత్తరువును ఆమోదించవలసిందిగా అభ్యర్థించారు. పారిశ్రామిక న్యాయస్థానం వారు వారి అభ్యర్థనను మురగబెట్టి నాలుగు నెలల తర్వాత జనవరి 7న దరఖాస్తుదారులను ఉద్యోగం నుండి తొలగించడానికి సహకార సంఘానికి అనుమతిస్తూ ఉత్తరువు చేశారు.

తాను 'రక్షిత ఉద్యోగిని' కనుక పారిశ్రామిక చట్టం క్రింద న్యాయస్థానం వారి వ్రాత పూర్వకమైన అనుమతి పొందందేతనను ఉద్యోగంలోంచి తొలగించే హక్కు సహకార సంఘానికి లేదని చేసిన తొలగింపు ఉత్తరువును ఆమోదించమని కోరే దరఖాస్తును, ఉత్తరువు చేయడానికి అనుమతించమని కోరే దరఖాస్తుగా భావించి పారిశ్రామిక న్యాయస్థానం తప్పుచేసిందనీ, పారిశ్రామిక న్యాయస్థానం ఆమోదించిన తొలగింపు ఉత్తరువు సెప్టెంబరు 8 నుండే అమలుకు రావాలని పారిశ్రామిక న్యాయస్థానం తన అధికారాన్ని అతిక్రమించిందని దరఖాస్తుదారు ప్రధానవాదం.

హైకోర్టు రిట్టు దరఖాస్తును ఆమోదించి రెండు వారాలలో సమాధానం ఇవ్వవలసిన నోటీసులను జారీచేశారు. దరఖాస్తుదారు తరఫున శ్రీ ఎం. కృష్ణారావు వాదించారు.

హైదరాబాదు, జనవరి 23

ఉద్యోగుల జీవితభీమా పథకం క్రింద రాష్ట్రంలో పనిచేస్తున్న వివిధ ఆసుపత్రులలో 1960 డిసెంబరు నెలలో దాదాపు 1,08,734 గురు వ్యక్తులు చికిత్స పొందారు. వివిధ ఆసుపత్రులలో యీకాలంలో మొత్తం 84 గురిని చేర్చుకున్నారు.

లక్షమంది బాలబడులు

తయారుచేయాలని సంకల్పం

ఖమ్మం, జనవరి 23

1961 ఆఖరునాటికి ఒకలక్షమంది బాలబడులను తయారుచేయటానికి భారత బాలబడి రాష్ట్రశాఖ కృషి చేస్తున్నది.

శిక్షణజట్టులు అతి చురుకుగా పనిచేస్తూ, యీ లక్ష్యాన్ని సాధించగలమనే ఆశాభావాన్ని కనబరుస్తున్నాయి.

ప్రస్తుతం బాలబడులసంఖ్య 65 వేలు.

ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం యీ ఏడాది రు. 40 వేలు మంజూరు చేశారు. ఈ ఉపాధ్యాయులలో 720 మంది పురుషులు, 480 మంది స్త్రీలు వున్నారు. ఆంధ్రప్రదేశ్ అంతటా శిక్షణా కేంద్రాలు నిర్వహిస్తున్నారు. తునికిచర్ల శిబిరంలో డిసెంబరు 1 నుంచి 6 వరకు 54 మంది పురుష ఉపాధ్యాయులకు శిక్షణ యిస్తారు. యీ శిబిరాన్ని భద్రాచలం సహాయక జిల్లా కమిషనర్ (బాలబడి సంఘం) శ్రీ టి. వి. జి. అర్. కృష్ణమూర్తి నిర్వహిస్తారు.

డిగాలే పథకాలకు [illegible] వైముఖ్యం

—:(o):—

తిరుగుబాటు ప్రభుత్వం మాత్రం సుముఖంగా వుందని అధికారుల ఆశ

ప్యారిస్, జనవరి 23

స్వయం నిర్ణయ సూత్రాన్ని అనువర్తింప చేసేముందు, అందుకు అనువుగా ఫ్రెంచి సేనలన్నీ వైదొలగాలని శ్రీ పర్వత్‌అబ్బాస్ విప్లవ ప్రభుత్వ ప్రధాని అన్నట్లు కెయిరోవార్త. శ్రీ అబ్బాస్ అలా అనలేదని వెంటనే సమాచారమంత్రి సవరణ చేశారు. ఈ ప్రకటన, సవరణలు వెంటవెంటనే జరగడంపల్ల సంప్రదింపులకు, డిగాలే విధానానికి విప్లవ ప్రభుత్వం సుముఖంగానే వున్నదని ఫ్రెంచి అధికార వర్గాలు భావిస్తున్నాయి.

డిగాలే సంస్కరణ పథకాలకు, ఇటీవల చేసిన అయిదు పుత్తర్వులకు తాము పూర్తిగా వ్యతిరేకులమని ఆల్జీరియాలోని ముస్లిము సంస్థలు ప్రకటించాయి.

ఆల్జీరియాలోని అనేక కార్మిక సంస్థలు డిగాలే విధానానికి వ్యతిరేకతను వెలిబుచ్చగా, ఫ్రెంచి కార్మిక సంస్థలు, రాజకీయ పక్షాలు శాంతియుత సంప్రదాయాలు జరగాలని తీర్మానించాయి.

ఒక తటస్థ దేశంలో ఫ్రెంచి, ఆల్జీరియా విప్లవ ప్రభుత్వాల ప్రతినిధుల మధ్య సహస్య తర్పలు జరుగుతున్నయనే వదంతులు ఇంకా ప్రబలంగానే వున్నాయి.

ఆల్జీరియాలో హింసాచర్యలు

ఆల్జిర్సు, జనవరి 23

ఆల్జీరియాలో గత 24 గంటలలో విధ్వంసకముఠాలు దాడి చెయ్యడం జరుగకపోయినా అనేకమందిని వధించడం, ఎత్తుకొనిపోవడం జరిగింది.

మొస్తాగనేమ్ అనే ప్రాంతంలో జరిగిన ఒక ప్రేలుడులో 10 మంది గాయపడ్డారు. తియారెట్ సమీపంలో ఇదరుముస్లింలు హత్య చెయ్యబడ్డారు. ఆల్జీర్సు సమీపంలోని 6 నగరాలలో అందోళనలు సాగుతూనే ఉన్నాయి. బెహాగ్లె అనేచోట ఒక ముస్లిం సరికి వేయబడ్డాడు. సిదిబెల్ అబెస్‌లో డిగాల్‌ను సమర్థించే సంఘం అధ్యక్షుని ఇంటివద్ద ఒక బాంబు ప్రేలుడు జరిగినా ఎవరికీ నష్టం కలుగలేదు.

అదిలాబాదులోని కమ్మర్లు, ప్రతంగులు కలిసి వాణిజ్య పరిశ్రమల శాఖ సలియరు సూపరింటెండెంటు శ్రీ టి. వి. శర్మ అధ్యక్షతన పారిశ్రామిక సహకారసంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

కుటీర పరిశ్రమలకు సహాయం

లఘుపరిశ్రమల మంత్రికి శిల్ప పారిశ్రామికుల వినతి

భువనగిరి, జనవరి 23

గత మంగళవారం వర్ధంగి శిల్ప పారిశ్రామిక సహకారసంఘం లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీకిచ్చిన సన్మాన పత్రంలో స్థానిక కుటీరపరిశ్రమలకు సహాయం చేయవలసినదిగా కోరారు. నాటి ఉదయం నల్లగొండ జిల్లా వాణిజ్య పరిశ్రమలశాఖ అసిస్టెంటు డైరెక్టరు సహకార పత్రాన్ని ఆవిష్కరించారు.

భూమి తనఖాబ్యాంకు అధ్యక్షులు శ్రీ పి. హనుమంతరావు అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ శివకోటి రఘుపతి ఆచారి, పంచాయతీ ఉపాధ్యక్షులు శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ ఎ. సత్యనారాయణ అడ్వకేట్, శ్రీ వి.పి. సుబ్రహ్మణ్య అయ్యర్, శ్రీ కృష్ణ పరమహంస మున్నగినారు ప్రసంగించారు.

నూతనంగా నిర్మించిన కర్మాగార ఆవరణలో కర్మ కోయు యంత్రాన్ని మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రారంభోత్సవం చేశారు.

దర్జీ కేంద్రాలు

జనవరి 26న ప్రారంభం

సికింద్రాబాదు, జనవరి 23

జనవరి 26న కచేరి ఆవరణలోని మహిళా ఏర్పు పావులో ఒక దర్జీ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఇలాంటి కేంద్రాలను ఇంకా రెండు మూడు చోట్ల కూడా ప్రారంభిస్తారు.

జిల్లా కాంగ్రెస్ సంఘం నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు చేస్తున్న ప్రయత్నాలలో యీ కార్యక్రమం ఒకటి.

కావలెను

ఆంధ్రప్రదేశ్ జిల్లాలన్నిటికి

"గుల్మర్గ్ రూమ్ కూలర్స్"కు

డీలర్లు కావలెను. దిగుప సోల్ ఏజెంట్లకు వ్రాయండి

బాంటియా కమర్షియల్ కార్పొరేషన్

బాంటియా బిల్డింగ్, సుభాస్‌రోడ్. సికింద్రాబాద్.

అత్యంత సంచలయుతమైన కుటుంబిక గాథ....

ఎ. వి. ఎమ్. వారి

* బిందియా *

బలరాజ్‌సాహనీ, పద్మిని, జగదీప్, విజయచౌదరి, డేవిడ్, ఓమ్‌ప్రకాశ్, మీనూముంతాజ్.

ప్రభాత్–హైదరాబాద్ అలంకార్–సికిందరాబాద్

ఆటలు: 2-45, 6-15, 9-45. 2 ఆటలు: 6-15, 9-45.

- కర్ణాటక ఫిలిమ్స్ రిలీజ్ -

"నేను అచ్చు తప్పులు వేస్తాననేగా

మీ రనేది?...."

కనకదుర్గమ్మను–మనకదుర్గమ్మ

"మగభార్యకు-ఆడ శిశువు"అనివేశాను

ఇవి అచ్చు తప్పులు కావని వాదన

మరి మిరేమంటారో?

అన్నపూర్ణా వారి

వెలుగునీడలు

చూచి మీరే చెప్పండి

భవదీయుడు: పెంగళప్ప

దీపక్‌మహల్ ప్యారడైజ్

3 ఆటలు : 2-15, 6-00, 9-30 2 ఆటలు: 6-00, 9-30.

— నవయుగ రిలీజ్ —

జనవరి 26వ తేదీన 2-30 గం॥ లకు మ్యాటినితో విడుదల!

తన భర్తపెట్టిన బాధలన్నీ సహించి సంసారమునకు స్థాతగా నిలిచి వెలుగుచూపిన ఒక ఇల్లాలి గాథ.....

ఆర్. ఆర్. పిక్చర్స్ వారి

ఇంటికి దీపం ఇల్లాలే!